39	Ranga Reddy	Improvements to Shameerper-Ghatkesar road from km 0/0 to 9/0	9.000	450.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Tenders under process

Sl.No	DISTRICT	NAME OF THE WORK	LENGTH(KM)/M (FOR BRIDGES)	AMOUNT OF ADMINISTRATIVE SANCTION (RS.IN LAKHS)	G.O. REFERENCE	TOTAL EXPENDITURE INCURRED ON THE WORK	REMARKS / STATUS OF THE WORK
40	Anantapur	Improvements by Widening and Strengtheing of Raydurg – Ballary road from km 0/0 to 38/862	38.862	400.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Agreement to be Concluded
41	Kadapa	Improvements to Pulivendula - Parnapally road from KM 20/0 to 28/0 in Kadapa District	8.000	500.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Agreement to be Concluded
42	Karimnagar	Improvements by Widening and Strengtheing of Jagityal - Kodimyal road from Km. 23/20 to 28/00	4.800	300.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Agreement to be Concluded
43	Guntur	Widening and Strengthening of Sattenapalli - Bayyavram road from Km. 13/00 to 23/42 in Guntur District	10.420	260.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	60.85	Work in progress
44	West Godavari	Improvements to road from Peagaruvu - Chinagaruvu road from KM 0/00 to 2/850 in W.G.district	2.850	150.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Agreement to be Concluded
45	Krishna	Strethening to Thiruvuru - Tunikipadu road from KM 26/0 to 39/996	13.996	200.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	83.39	Work in progress
46	Kurnool	Improvements to carriage way of Kodumuru - Veldurthi road from Km 0/0 to 26/4	26.400	200.00	G.O.Ms.No. 277, T,R&B, Dt.04.10.07	0.00	Agreement to be Concluded
47	Ranga Reddy	Strengthning to Shankarpally - Marpally road from Km.4/0 to 8/0.	4.000	200.00	**G.O.Ms.No. 310, T,R&B, Dt.29.10.07**	0.00	Agreement to be Concluded
48	Krishna	Widening and Strengthening of GNT Road to VM road via Autinagar from Km.0/0 to 4/045 in Vijayawada	4.045	350.00	G.O.Ms.No. 310, T,R&B, Dt.29.10.07	0.00	Work commenced
49	Karimnagar	Improvements by Widening and Strengthening of PWD road at Donganarri - Mallial via Kondagattur road from Km.1/80 to 8/80.	7.000	400.00	G.O.Ms.No. 310, T,R&B, Dt.29.10.07	0.00	Tenders in process
50	Adilabad	Improvements by Widening and Strengthening of Utnoor to Asifabad road from Km 0/0 to10/0.	10.000	200.00	**G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08**	0.00	Work commenced
51	Anantapur	Widening and Strengthening the road from Km 59/0 to 105/4 of Anantapur-Kalyandurg-Rayadurg road in Anantapur District	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
52	East Godavari	Improvements to Murumalla - Thillakuppa road from Km.0/0 to 10/6	10.600	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders invited
53	Guntur	Improvements to Vellaturu - Pedapulivarru - Penumudi road from KM 0/00 to 6/00	6.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Estimate-remarks awaited from SE
54	Karimnagar	Improvements to road from Vemulawada to Dongalamari from KM 0/0 to 28/3.	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Estimate stage-clarification awaited
55	Karimnagar	Improvements to Chelgal - Itkyal road from KM 0/0 to 23/440	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Agreement to be Concluded
56	Khammam	Widening and strengthening of Burgampadu - Eturunagaram road from Km 54/0 to 65/0	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process

Sl.No	DISTRICT	NAME OF THE WORK	LENGTH(KM)M (FOR BRIDGES)	AMOUNT OF ADMINISTRATIVE SANCTION (RS.IN LAKHS)	G.O. REFERENCE	TOTAL EXPENDITURE INCURRED ON THE WORK	REMARKS / STATUS OF THE WORK
57	Kurnool	Improvements to the carriageway from Km 26/0 to 52/0 of Nandyal - Atmakur road	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
58	Mahabubnagar	Improvements to Mahaboobnagar - Chincholi road from 36/00 to 65/00	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders Invited
59	Nalgonda	Improvements to Narkatpally - Munugodu road from Km 0/0 to 7/0	7.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
60	Nellore	Widening and Strengthening of Kavali – Udyagiri – Seetharamapuram road from Km18/0 to 35/280	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Agreement to be Concluded
61	Nizamabad	Widening and Strengthening from KM 0/0 to 11/150 of Mogpal to Dichpally Railwaly Station, 0/350 to 1/6 of Lead road to Dichpally Village and 0/0 to 1/880 of Dichpally village to NH-7 .	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders invited
62	Prakasam	improvements to Podili - Markapur Road from km 41/90 to 43/050 and Markapur –Dornal Road km 0/0 to 1/80 (From radio Station to Markapur Railway Station)	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	tenders invited
63	Srikakulam	Widening and strengthening of Dola - Polaki - Nowpada road from Km 0/0 to 37/215.	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders Invited
64	Visakhapatnam	Widening and Strengthening of Gopalapatnam - Sontyam road from Km.5/2 to 13/320	8.120	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
65	Warangal	Improvements to Thorrur Veligonda road from Km 2/80 to 26/60	9.500	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	no . Response-Tenders to be Invited
66	Anantapur	Widening and Strengthening the road from Km 0/0 to 35/5 (Left over bits) of Kadiri-Hindupur road	10.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
67	Kadapa	Imprvements to Rayalapuram - Gandlur road from Km. 28/00 to 35/00	7.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Tenders in process
68	Nizamabad	improvements to Nizamabad - Warni road from Km.8/0 to 15/0	7.000	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Estimate
69	Ranga Reddy	Improvemetns to Ghatkesar - Anajpur road from Km 0/0 to 10/0	10.150	200.00	G.O.Ms.No.5, T,R&B, Dt.08.01.08	0.00	Agreement to be Concluded
70	Chittoor	Improvements to the carriageway from Km. 0/00 to 10/00 of Garnimetta - Dinnemudipalle (via) Motupallivandlapalli	10.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
71	Kadapa	Imprvements to Yerraguntla - Proddatur road from Km. 2/00 to 7/00	5.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
72	Karimnagar	Improvements to Machareddy - Mustabad - Siddipet from KM 0/0 to 30/0 in Karimnagar District	30.000	517.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
73	Karimnagar	Improvements to Metpally - Damrajpally from KM 6/400 to 24/500 Via Obalapur, Mogilipet in Karimnagar District	18.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	

Sl.No	DISTRICT	NAME OF THE WORK	LENGTH(KM)/M (FOR BRIDGES)	AMOUNT OF ADMINISTRATIVE SANCTION (RS.IN LAKHS)	G.O. REFERENCE	TOTAL EXPENDITURE INCURRED ON THE WORK	REMARKS / STATUS OF THE WORK
74	Khammam	Widening and strengthening from Km 12/3 to 24/0 of Dornakal - Chandrugonda road	11.700	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
75	Krishna	Widening & Strengthening of NH.9 to Makkapet road (via) Penuganchiprolu from Km. 9/40 to 13/40	4.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
76	Kurnool	Improvements to Adoni - Siruguppa road from KM 3/0 to 26/7	23.700	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
77	Mahabubnagar	Widening and Strengthening of Kollapur - Pebbair road from Km 1/0 to 8/0	7.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
78	Medak	Improveents to Pastapur to Kuppanagar from KM 13/0 to 15/0 and 18/0 to 28/5 in Medak District	12.500	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
79	Nalgonda	Improvements to Suryapet - Nimmikal - Dantalapally from Km 9/6 to 36/4.	26.800	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
80	Nellore	Widening and Strengthening of Manubolu – Podalakur road from Km.18/0 to 25/250 in Nellore Dist.	7.250	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
81	Prakasam	Improvements to Giddalur-Porumamilla Road from km 14/0 to 22/2 in Prakasam District	8.200	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
82	Ranga Reddy	Widening and Strengthening of Hyderabad - Bijapur road from Km. 20/00 to 32/00	12.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
83	Srikakulam	Widening and strengthening of Calingapatnam - Parlakimidi road from Km 9/0 to 18/4 in Srikakulam district	9.400	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
84	Visakhapatnam	Widening and Strengthening of Anakapalli - Chodavaram road from Km.3/2 to12/4 in Visakhapatnam Dist.	9.200	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
85	Vizianagaram	Widening and Strengthening of Thotapalli - Gunupuram road from Km 0/0 to 39/600 in Vizianagaram district	39.600	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
86	Warangal	Widening and strengthening to Parkal - Huzurabad road from Km 23/0 to 32/6	9.600	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
87	West Godavari	Improvements to Kanuru - Lankalakoderu road from Km 0/0 to Km 11/278 (D.L.K road from Tanuku to Undrajavaram)	11.278	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
88	Chittoor	Improvements to the carriageway in Km 12/0 to 25/6 of Chittoor - Aragonda road to Patoor (via) Irala	13.600	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
89	Karimnagar	Improvements to Manthani - Ramagundam Road from KM 0/0 to 24/6 in Karimnagar District	24.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
90	Kadapa	Improvements to Alladupalli-Eturu road from Km. 0/0 to 11/050	6.200	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
91	Krishna	Widening & Strengthening of Gudivada- Polukonda- Kanukollu road from Km 0/0 to 12/0	12.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	

12

Sl.No	DISTRICT	NAME OF THE WORK	LENGTH(KM)/M (FOR BRIDGES)	AMOUNT OF ADMINISTRATIVE SANCTION (RS.IN LAKHS)	G.O. REFERENCE	TOTAL EXPENDITURE INCURRED ON THE WORK	REMARKS / STATUS OF THE WORK
92	Kurnool	Improvements to the carriageway of Banaganapally -Kolimigundla road from km 1/0 to 36/894	35.894	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
93	Medak	Improvements to Bhoompally to Dommata road from KM 0/0 to 16/2 in Medak District	16.200	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
94	Medak	Improvements to Wadiaram-Medak road from KM 13/9 to 17/8 & 18/8 -22/8 in Medak District	13.900	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
95	Nalgonda	Widening and Strengthening of Rayagir - Motkur road from Km. 0/00 to 10/00	10.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
96	Vizianagaram	Strengthening Garbham-Uttaravalli Road from Km 0/0 to 12/0 in Vizianagaram District	12.100	110.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
97	West Godavari	Widening and Strengthening Bhimadole to Kamavarapukota road from Km 0/0 to Km 25/6	16.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
98	Chittoor	Improvements to the carriageway from Km 39/4 to 60/2 of Rayachoti – Angallu road	20.800	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
99	Medak	Improvements to PWD road fron S-N-A road to Singaor "X" road (Via) Peddareddypet, Aksanpally from KM 0/0 to 15/0 in Medak District	15.000	200.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
100	East Godavari	Improvements to Sundarapalli-Kundurulanka road (via)Tamarapalli,Dangeru and Kunduru from Km 0/0 to 9/325 in East Godavari District	9.330	375.00	Received on 07.02.2008 from GOI..,	0.00	
101	Guntur	Improvements to road from Chebrolu to V.N Palem (Va) Vadlamudi,Salapadu from Km 0/0 to 6/940 in Guntur District	6.940	351.89	Received on 07.02.2008 from GOI..,	0.00	
102	Guntur	Improvements to Vellaturu - Pedapulivarru - Penumudi road from KM 6/0 to 12/140 in Guntur District	6.140	623.45	Received on 07.02.2008 from GOI..,	0.00	
103	Medak	Improvements to Gouraram-Dandupally road from Km 0/0 to 5/0 in Medak District	5.000	301.42	Received on 07.02.2008 from GOI..,	0.00	
104	Medak	Improvements to Sangareddy-Narsapur-Toopran-Gajwel-Jagadevpur road from Km 45/0 to 49/8 in Medak District	4.800	348.67	Received on 07.02.2008 from GOI..,	0.00	
		GRAND TOTAL	**1372.97**	**24677.43**		**904.77**	
				T.JEEVAN REDDY MINISTER FOR ROADS & BUILDINGS Govt. of Andhra Pradesh HYDERABAD.			

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఎట్లా వుంది అంటే అధికారులు రాసిఇచ్చింది వారు ఇక్కడ చదవడం జరిగింది. కాని వాస్తవం దానికి విరుద్ధంగా వుంది. కేంద్ర ప్రభుత్వ నుంచి వచ్చే నిధి వాస్తవికంగా మన రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడంలో మన ప్రభుత్వం విఫలం అవుతుంది. ఈ రకంగా చెప్పాలంటే 2005.06లో మనం చేపట్టిన పనులు 175.69 కోట్ల 107 కోట్లు రూపాయలు పూర్తి కాకపోవడానికి కారణం ఏమిటి? డిపార్టుమెంటు పరిశీలన చేసిందా అని అడుగుతున్నాను. 2006 -07లో

55.17 కోట్లు ఇక్కడ లెక్కలకు సంబంధించి మంత్రిగారు చెబుతున్నారు 49.80 కోట్ల రూపాయలు అని మాకు ఇచ్చిన స్టేట్‌మెంటులో, నా దగ్గర స్టేట్‌మెంటు వున్నది 26.86 కోట్ల రూపాయలని అంటే స్టేట్‌మెంటు లెక్కలు చేసేటటువంటి అధికారులు స్టేట్‌మెంటులో తప్పులు చూపిస్తున్నారు. అంటే వాళ్లు లెక్క తప్పు చూపిస్తున్నారు. మెజర్‌మెంటు రికార్డు బుక్ తప్పు చేస్తారా? మంత్రిగారు చూసుకోలేదా? అధికారులు చూసుకోలేదా? అందువల్ల ఈ రకమైనటువంటి అసంబద్ధమైన లెక్కలు , 2007-08 సంబంధించి 164.50 కోట్లు 69 పనులు 117 కోట్లు మాత్రమే ప్రగతి వుందని చెబుతున్నారు. వీటి అన్నిటిని చూస్తే వాస్తవికంగా మన రాష్ట్రం సిఆర్ఎఫ్ విషయంలో చాలా వెనుకబడి వున్నది ప్రక్క రాష్ట్రాల తో పోల్చి చూసుకుంటే కారణం ఏమంటే తారు రేటు పెరిగిపోయింది ఇతర ధరలు బాగా పెరిగిపోయాయి, ఎస్టిమేట్సు ధరలు పెరిగిపోయాయి. మహారాష్ట్ర, తమిళనాడు, వాళ్లు ఏమి చేశారు అంటే పెరిగిన రేట్లకు సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు భరించి ఆ పనులు పూర్తి చేశారు. మన రాష్ట్రంలో ఆ రకమైన చర్యలు తీసుకోనందువల్ల మనం ఈ పనులు సకాలంలో పూర్తి చేయనందువల్ల కేంద్రం నుంచి నిధులు రాలేదు. ఒక రకంగా మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది. అందువల్ల దీనికి సంబంధించిన విషయాలకు సంబంధించి మంత్రిగారు ఏ రకమైన సమాధానం చెబుతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఆర్ అండ్ బి పరిస్థితి మనందరికి తెలిసిందే ఎందుకంటే మనం రోజు ప్రయాణం చేస్తున్నాము, రోడ్ల పరిస్థితిచాలా అధ్వాన్నంగా వుంది,. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా రిలీజ్ కావడం లేదు. 4 సంవత్సరాలు ఆర్ అండ్ బికి హాలిడే ప్రకటించామని మంత్రిగారు చెప్పారు. మనకు వచ్చే ఒకేఒక గ్రాంటు సిఆర్ఎఫ్ గ్రాంటు. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం చాలా వెనుకబడి ఉన్నాము. మనం ఎలాగు ఖర్చు పెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటు రాబట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందాము. తెచ్చిన గ్రాంటును కూడా ఖర్చు పెట్టడం లేదు. దీని మీద మంత్రిగారు రెవ్యూ చేస్తున్నారా? ఒక వర్క్ టెండరు అయినా తరువాత ఎందుకు మొదలు కాలేదు దీనిలో ఉన్న లోపాలు ఏమిటి అనేది ఒకసారి రెవ్యూ చేసే పరిస్థితి ప్రభుత్వానికి కాని మంత్రిగారికి కాని లేదు. ఎంత గ్రాంటు వచ్చిందో మాకు లిస్టు ఇచ్చారు. అప్పుటి ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రామమోహనరావుగారు గ్రాంటు అంతా ఆ జిల్లాకే ఖర్చు పెట్టారు. ఈ మధ్య కాలంలో గ్రాంటు అంతా ముఖ్యమంత్రిగారి జిల్లా అయిన కడపకు వెళుతుంది. ఈ రెండు జిల్లాలేనా ఈ రాష్ట్రంలో వున్నది అని నేను అడుగుతున్నాను. కేంద్రం నుంచి సిఆర్ఎఫ్ గ్రాంటు భారీ స్థాయిలో తీసుకురావడానికి ఎందుకు వైఫల్యం చెందారు?

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల): అధ్యక్షా,గత రెండు సంవత్సరాలుగా ఆర్ అండ్ బి రహదారులకు సంబందించి జిల్లా వారిగా వివరణ ఇవ్వమని మంత్రిగారిని అడగడం జరిగింది. మంత్రిగారు జిల్లా వారిగా ఇవ్వలేదు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లాకు సంబంధించిన సిఆర్ఎఫ్ గ్రాంటు క్రింద ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం మంత్రిగారికి వుంది. మొన్న ముఖ్యమంత్రిగారు ఆర్ ఆండ్ బికి సంబంధించి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఈ సంవత్సరం ఇస్తున్నామని చెప్పడం జరిగింది. దానిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాలో ఉన్నటువంటి కొత్తవలస గ్రామం నుంచి దేవరాపల్లి గ్రామం వరకు చాలా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. సిఆర్ఎఫ్ గ్రాంటు క్రింద ఏ మాత్రం కేటాయించలేదు. అది చాలా ప్రధానమైన రహదారి .

ఉ.9;00

శ్రీ యం.ఏ. గఫూర్(కర్నూల్)ః అధ్యక్షా, ఈ టేబుల్‌లో ఇచ్చిన సమాధానంలో 2005 - 2006వ సంవత్సరమునకు సంబంధించి మూడు సంవత్సరాల క్రిందట సార్, ఎమౌంట్ సాంక్షన్‌కు, ఎమౌంట్ రిలీజ్‌కు

చాలా తేడా వుంది. 2006 - 2007వ సంవత్సరమునకు వచ్చేసరికి ఊహించలేనంతగా రూ. 49 కోట్లకు తగ్గిపోయింది. 2007 - 2008వ సంవత్సరమునకు వచ్చేసరికి రూ. 117 కోట్లు. అంటే 2005 - 2006వ సంవత్సరము వున్నదే 2007 - 2008వ సంవత్సరములో వుంది. ఈ సంవత్సరానికి వచ్చేసరికి రూ. 82 కోట్లు సార్. అంటే నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తేవల్సిందేమంటే ఇక్కడ మన రాష్ట్రం యొక్క వాటా ఇప్పుడు కేంద్రం యొక్క రోడ్డు డెవలప్‌మెంట్ ఫండ్ సార్ ఇది. కేంద్రం నుంచి సిఆర్‌యఫ్ తీసుకుందామంటే, నార్మ్స్ ఏమి వున్నాయి? ఇది వాళ్ల ఇష్టము వచ్చినట్లుగా వారు ఇస్తారా? లేక మనం అడిగే పనుల బట్టి ఇస్తారా? అడగడంలో వైఫల్యమా? అడిగినా గాని వారు ఇవ్వడం లేదా? ఇటువంటివి చాలా అన్యాయంగా వున్నాయి. రాష్ట్రానికి చాలా అన్యాయం జరుగుతుంది. ఎందుకంటే పనులు చూస్తే చాలా పక్ష పాతంతో కూడుకున్నటువంటి పద్ధతి వుంది. ఇది నిర్ణయం చేసేది ఎవరు? ఏ రోడ్లు బాగా లేవనే ప్రాతిపదిక మీద నిర్ణయం చేస్తారా? ఎవరు అధికారంలో వుంటే, అంటే మంత్రులుగా వుంటే వారి జిల్లాలకు పోతాయా? కేంద్రం నుంచి మీరు ఎంత అడిగారు? మరి కేంద్రం నుంచి ఎందుకు ఇంత తక్కువ వచ్చింది?

శ్రీ టి. జీవన్ రెడ్డిః సభ్యులు అచ్చన్నాయుడు గారు మంత్రి గారు ఆర్ ఆండ్ బికి 4 సంవత్సరాల హాలిడే ప్రకటించారని, చెప్పే స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నారు. అది ఎక్కడ చెప్పాడో, నాకు అయితే తెలియదు. అంతకు ముందు వున్న మంత్రి గారు చెప్పారు. ఈ ప్రభుత్వం ప్రాధాన్యత రంగాలలో ఏ విధంగానైనా సరే, నీటి పారుదల శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందో, దాని తదుపరి ప్రాధాన్యత సంతరించుకున్న ఆర్ ఆండ్ బి శాఖ అని చెప్పక తప్పదు. ఈ మధ్య గౌరవ ముఖ్య మంత్రి గారు 2007 - 2008వ సంవత్సరమునకు సంబంధించి కేటాయింపులు చేసిన నిధులకు అదనంగా ఆర్ ఆండ్ బి శాఖ ఖర్చు చేస్తున్నటువంటి నిధులను సమర్థవంతంగా ఖర్చు చేసినటువంటి పరిస్థితిలో రూ. 200 కోట్లు ఏదైతే వుందో, అదనంగా కూడా కేటాయింపు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి కూడా ఇది పెట్రోల్, డీజిల్‌పై వచ్చేటటువంటి సెస్ నుండి మన ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి పనులు మంజూరు పొందడం జరుగుతుంది. 2000 - 2001వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సిందీ రూ. 81 కోట్లు. 2001 - 2002వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 81 కోట్లు. 2002 - 2003వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 81 కోట్లు. 2003 - 2004వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 77 కోట్లు. 2004 - 2005వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 77 కోట్లు. 2005 - 2006వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 131.71 కోట్లు. 2006 - 2007వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 131.71 కోట్లు. 2007 - 2008వ సంవత్సరమునకు సంబంధించి మన రాష్ట్రానికి రావల్సింది రూ. 131.71 కోట్లు. అంటే ఈ విధంగా గడచిన 8 సంవత్సరాలలో మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావలసినటువంటి సిఆర్‌ఎఫ్ నిధులు రూ. 793.23 కోట్లు. దీనికి గాను మనం మంజూరు పొందినటువంటి పనులు ఈ 8 సంవత్సరముల కాలంలో రూ. 982.13 కోట్లు అధ్యక్షా, రూ. 982.13 కోట్లకు పనులు మంజూరు పొందడం ఏదయితే జరిగిందో, దానికి గాను రూ. 637.86 కోట్లు మనం ఇంత వరకు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన పనులు ఏవైతే వున్నవో, మరి ప్రోగ్రెస్‌లో వున్నవి ఏ పరిస్థితులో కూడా మనకు కేంద్రం నుంచి రావలసినటువంటి యొక్క నిధులు రాబట్టుకోవడంలో మనం ఇప్పటికి ముందున్నాము. 2007 - 2008వ సంవత్సరమునకు సంబంధించిన మన రాష్ట్రానికి ఇప్పుడు నేను ఏదైతే జవాబులో తెలుపడం జరిగిందో రూ. 164.50 కోట్లు ఒకటి అయితే దానికి అదనంగా ఈ మధ్యనే రూ. 82.27 కోట్లు మంజూరు పొందడం, అంటే 2007 - 2008వఆర్థిక సంవత్సరానికి

గాను మనం రూ. 246 కోట్ల పనులను మంజూరు పొందడం జరిగింది. గౌరవ సభ్యులు చాడ వెంకట రెడ్డి గారు, రూ. 26 కోట్లు అని జవాబులో తెలుపడం జరిగిందని ఏదైతే మనవి చేశారో, అది ఆ సంవత్సరం ఏదైతే వుందో రూ. 55 కోట్ల పనులు మంజూరు పొందడం జరిగిందో, ఆరూ. 55 కోట్లకు గాను ఆ సంవత్సరం రూ. 26 కోట్లు మనం ఖర్చు చేయడం జరిగింది. మరి తదుపరి సంవత్సరంలో it is a continuous process మనం ఒక సంవత్సరం మంజూరు పొందినటువంటి రోడ్డు ఆ సంవత్సరం పూర్తి కాని పక్షంలో, తదుపరి సంవత్సరమునకు ఖర్చులోకి పోతుంది. It is another important thing. ఈ రోజు సిఆర్ఎఫ్ ఎమౌంట్ it is not lapsable. మనం కేంద్రం నుంచి రావలసినటువంటి నిధులను పూర్తి స్థాయిలో రాబట్టుకొవడానికే కాకుండా, మనం అధిక నిధులను రాబట్టుకొవడానికి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది. అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: That is enough. I will come back to you.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః స్పీకర్ గారు రాష్ట్రంలో ఈ రోజు ఏ రోడ్డుకు వెళ్లినా అధ్యక్షా, ఆర్ అండ్ బి పరిస్థితి ఎంత దారుణంగా వున్నదంటే, గత నాలుగు సంవత్సరాల కాలం నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లను ఏ మాత్రం కూడా పట్టించుకోవడం లేదు. ON Record కూడా ఇక్కడ చెప్పారు. హాలీడే అని అప్పుడు వున్న మంత్రి గారు మా శాఖకు హాలీడే ప్రకటించామని చెప్పారు. అంత దారుణంగా కనీసం ఏ రోడ్డు పైన పోయినా మనకు ఈనాడు ఒక దానికి కూడా రిపేర్ ప్రకమంగా లేదు. కొత్తగా కూడా రోడ్లు వేయలేదు. అదే విధంగా ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ తేవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతున్నది. అదే విధంగా జాతీయ రహదారులను కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మేము వేసిన రోడ్లకు మట్టి వేసే దిక్కు కూడా లేకపోయింది. పరిస్థితి ఇంత దారుణంగా తయారు అయింది. కనీసం ఈనాడు బడ్జెటు కేటాయింపులు వున్నాయి. ఈ బడ్జెటులో కేటాయింపులైనా సక్రమంగా ఖర్చు చేస్తారా? ఈ రోజు రోడ్లను చాలా బాగా చేస్తామని చెప్పారు. కనీసం జీవన్ రెడ్డి గారు మీ డిపార్టుమెంట్‌కు వచ్చిన కేటాయింపులతో, మీరు సంతృప్తి చెందారా? వచ్చిన కేటాయింపులతో ఆర్ ఆండ్ బి మంత్రిగా మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. Are you satisfied with the allegation made by your Depatrment? మీకు సరైనటువంటి అలొకేషన్స్ లేవు. రోడ్స్‌కు పూర్తిగా హాలీడే ప్రకటిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికాభివృద్ధి సాధించాలని అంటాము. మీకు ట్రాన్స్‌పోర్టుకు సరైన పరిస్థితి లేకుండా కనెక్టివిటి సరిగా లేకుండా వున్నటువంటి వాటిని కనీసం మెన్‌టెనెన్స్ కూడా లేకపోయినట్లైతే చాలా దారుణంగా వుంటుంది, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలిసీ పెట్టారు. రోడ్డులను మానివేసి ఏర్‌పోర్ట్సు కడుతారంటా ఎందుకంటే వాళ్లు గాలిలో తిరగాలని, ఎందుకంటే ముఖ్య మంత్రి గారు గాలిలో తిరుగడం అలవాటు అయిపోయింది. అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి హెలికాప్టర్ నుండి ఆయన దిగడం లేదు. ఎప్పుడైన రోడ్డు మీద ప్రయాణం చేస్తే, రోడ్ల సంగతి తెలుసుంది. విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జంక్షన్ సిగ్నల్స్ లేవు. డివైడర్స్ లేవు. ఇక్కడ మెయిన్‌టెనన్స్ లేదు. ఈ విధంగా పరిస్థితి దారుణంగా తయారైనా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నది. కనుక ఈ సంవత్సరం అలొకేషన్ ఎంత? ఏ రోడ్లను ఏ విధంగా తీసుకుంటారు?

MR.SPEAKER: It should be very specific.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం ఎట్లా వుందంటే దాట వేసే సమాధానం వుంది. నేను స్పెసిఫిక్‌గా అడిగాను. 2006 - 2007వ సంవత్సరమునకు రూ. 55.17 కోట్లకు 22 పనులు

అన్ని చెప్పారు. రూ. 49.80 కోట్లు స్వీకరించామని చెప్పారు. ఖర్చు అయినని. అయితే ఇక్కడ స్టేట్‌మెంట్‌లో ఏమి చూపిశారంటే రూ. 26.86 లక్షలు అన్ని చూపించారు. నేను ఆ స్టేట్‌మెంట్ తప్పుపట్టినాను. అయితే, నాకు చూపించిన స్టేట్‌మెంట్‌ను కావాలంటే అధ్యక్షా, మీకు చూపిస్తాను. ఇక్కడ చూపించిన స్టేట్‌మెంట్‌కు నా దగ్గర వున్న స్టేట్‌మెంట్‌కు తేడా వుందనేది ఒకటి. రెండవది ఏమంటే సిఆర్ఎఫ్ గురించి కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. కేంద్రం నుంచి నిధులు రాబట్టాలంటే ఏమి చేయాలంటే ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సకాలంలో పనులు పూర్తి చేయాలి. తారు రేటు పెరిగిపోయి, ఎస్టిమేట్ రేటు పెరిగిపోయి, కాంట్రాక్టర్స్ ముందుకు రాక సకాలంలో పూర్తి చేయనందుకు మనకు నిధులు రాలేదనేది మాకు తెలిసినటువంటి నగ్న సత్యం.

ఉ.9.10

ఈ మంత్రిగారు బాధ్యతలను చేపట్టిన తరువాత, కేంద్రప్రభుత్వం నుండి నిధుల సేకరణకై, ఢిల్లీకి గౌరవ ఎంపీలను కూడా తీసుకవెళితే, అక్కడి మంత్రి గారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నుండి నిధులను కేటాయిస్తాం కానీ మీ రాష్ట్రంలో నిధులు ఖర్చు కావటంలేదని, ఎంత ఖర్చు అయితే అన్ని నిధులను మేము కేటాయిస్తామని సమాధానమిచ్చారు.

(ఇంటరప్షన్స్)

MR.SPEAKER : This is the Question Hour. Let the Minister reply. You please sit down.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్ గారు ఎక్కడ తిరుగుతున్నారో నాకు తెలియదు కాని రోడ్లు మరియు భవనాల శాఖలో నూతనంగా నిర్మించే రోడ్లు మరియు భవనాలు పూర్తి నాణ్యతతో నిర్మించడం జరుగుతోంది. కేంద్రప్రభుత్వం నుండి మనకు రావలసిన నిధులను కూడా తీసుకోవడం జరిగింది. గడచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో మన రాష్ట్రానికి కేటాయించిన నిధులు రూ.793 కోట్లు. అందులో ఇప్పటివరకు రూ.637 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మిగిలిన రూ.160 కోట్లు ఖర్చు చేయవలసి ఉంది. 2007-2008 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.264 కోట్ల నిధులను సెంట్రల్ రోడ్ ఫండ్ క్రింద మంజూరు పొందడం జరిగింది. 2006-2007 ఆర్థిక సంవత్సరానికి రూ.55 కోట్ల నిధుల మంజూరు కాగా రూ.26 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఒక ఆర్థిక సంవత్సరంలో రోడ్లు మరియు భవనాల నిర్మాణానికై కేటాయించిన నిధులతో ప్రారంభించిన రోడ్ల నిర్మాణాలు ఆ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయలేకపోతే తర్వాత ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయవచ్చు. క్రేంద్రప్రభుత్వం నుండి నిధులను రాబట్టుకొనుటకు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులందరినీ మరియు కేంద్ర మంత్రివర్యులను కూడా తీసుకొని కేంద్ర ఉపరితల రవాణా శాఖా మంత్రి టి.ఆర్.బాలు గారిని కలవడం జరిగింది. అప్పుడు మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యతను ఇస్తామని చెబుతూ రూ.88 కోట్లను మంజూరు చేయడం జరిగింది.

MR.SPEAKER : Venkat Reddy garu, now you ask the Question., Don't' get into an argument.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, తారు ధరలు పెరగడంతో అంచనాలు పెరగడంతో రాష్ట్రప్రభుత్వం సరయిన నిధుల కేటాయింపు చేయకపోవటం వల్ల గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రానికి చాలా అన్యాయం

జరుగుతోంది. మంత్రిగారు ఈ సంవత్సరం రూ.164 కోట్లకు గాను, రూ.230 కోట్లను కేటాయింపులు తీసుకున్నామని చెప్పారు. గత సంవత్సరం రూ.55 కోట్లు మత్రమే ఖర్చు చేశారు. ఇది చాలా అన్యాయమా? కాదా? ఈ అన్యాయానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంది. పంచాయతీరాజ్ శాఖ నిర్వహించే రోడ్లు గుంటలు పడి రవాణాకు నోచుకోని పరిస్థితులలో ఉన్నాయి. ఆ రోడ్లలో బస్సులు, లారీల యాక్సిడెంట్లు విపరీతంగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులను పెరిగిన ధరలకు అనుగుణంగా కేటాయిస్తే కేంద్రప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులను రాబట్టుకోవడానికి కూడా అవకాశం ఉంది. తప్పనిసరిగా రాష్ట్రం యొక్క వాటాను పెంచడానికి ప్రయత్నం చేస్తారా లేదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

SRI KOMIREDDI RAMULU(Metpally) : Speaker Sir, my friend Mr. Jeevan Reddy is doing commendable job. I compliment him. I will tell an interesting issue Sir. The Congress party in-charge in the State of Andhra Pradesh, Mr. Veerappa Moili was addressing the Congress Legislators sometime back. While addressing, he was saying that the Gujarat Chief Minister Mr. Narendra Modi is atrocious Chief Minister but the roads in his State are very good. Therefore, he was telling that roads have to be that good to get the votes ultimately. I request Mr. Jeevan Reddy to be very serious on this aspect. The accident rate is very high. The CRF grant, honestly speaking is not competable with Tamil Nadu. Tamil Nadu is getting more funds. Our state should also get more funds.

శ్రీ ఆర్.రవీంద్రకుమార్ : అధ్యక్షా, రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి మా దేవరకొండ నియోజక వర్గంలో నల్గొండ నుండి మహబూబ్‌నగర్‌కు స్టేట్ హైవే రోడ్డు ఉంది. నేను ఎన్నికైన రోజు నుండి ఇప్పటివరకు రోడ్డుకు పడిన ఒక గుంట గాని, పాడయిన రోడ్లను సరిచేయడానికి ఒక్క పైసా కూడా ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టడం జరగలేదు. నేను అక్కడ ఉన్న ఎస్‌ఈ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు మిగతా అధికారులందరి దృష్టికి తీసుకువెళ్లాను. అయినా ఏమీ ప్రయోజనం లేదు. రోడ్ల ప్రక్కన గుంటలు పడితే కనీసం మట్టి పోసే దిక్కు కూడా లేదు. రోడ్ల ప్రక్కన నెలల తరబడి కల్వర్టులు కట్టకపోవడం వల్ల ఆ కల్వర్టుల కోసం తీసిన గుంటలలో పడి ముగ్గురు వ్యక్తులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. నల్గొండ, మహబూబ్‌నగర్ స్టేట్ హైవే రోడ్ల ప్యాచ్‌వర్క్‌కు, రిపేర్లకు నిధులు మంజూరు చేయడంలో అన్యాయం చేయడం జరిగింది. ఇప్పుడేమో ప్యాకేజ్‌లు పెట్టామంటున్నారు. టెండర్లు పిలవడం లేదు. తారు ధర పెరిగిపోవడం వల్ల కాంట్రాక్టర్లు కూడా ఎవరూ ముందుకు రావడం లేదు. దేవరకొండ, డిండి నుండి శ్రీశైలానికి వెళ్లే రోడ్డు గుంటలమయమై చాలా దారుణంగా ఉంది.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, చాడ వెంకటరెడ్డి గారు, నేను కూడా రాజీవ్ రహదారి మీదే ప్రయాణం చేస్తాం. రోడ్లు నాణ్యతతో నిర్మించడం వల్లనే వాహనాలు 100 కి.మీ. వేగంతో నడపగలుగుచున్నాం. ప్రమాదాలకు, రోడ్ల నాణ్యతకు సంబంధం లేదు. వాహనాల వేగం పెరగడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల వేగాన్ని తగ్గించడం, షార్స్ కర్వ్‌ను తొలగించడం, రోడ్ల వెడల్పును పెంచడం, డివైడర్స్‌ను పెంచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం కాని రోడ్ల నాణ్యత ప్రమాదాలకు కారణం కాదు. హైదరాబాద్, బెంగుళూర్, కర్నూలు రహదారిని ఫోర్‌లేన్‌లతో నిర్మించడం జరుగుతుంది. ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులో మొదటి ప్రాధాన్యత సాగునీటి రంగానికి, తర్వాత ప్రాధాన్యత రోడ్లు మరియు భవనాల శాఖకు ఇవ్వడం జరిగింది.

ఉ.9.20

ఈవేళ గౌరవ సభ్యులు చేసిన సూచనలన్నింటిని కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. మీరు ఇంకా ఏవైనా నూతన రోడ్ల నిర్మాణం గురించి సూచనలు చేయండి, తప్పకుండా వాటిని పూర్తి చేయడానికి కూడా ప్రయత్నం చేస్తాము. దేవేందర్‌గౌడ్ నియోజకవర్గంలో ఈ మధ్య కాలంలోనే దుండిగల్-మేడ్చల్ మధ్య వేసిన రోడ్డుకు సి.ఆర్.ఎఫ్. నుండి నాలుగు కోట్ల రూపాయల నిధులు పొందడం జరిగింది. గౌ.సభ్యులు వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ, 2006-07 సంవత్సరంలో కేవలం రూ. 55 కోట్లు మాత్రమే మంజూరు పొందడం జరిగిందని మనవి చేశారు. 2005-06 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రూ. 131 కోట్లు రావలసి ఉన్నప్పటికీ మనకు రూ. 175.69 కోట్లు వచ్చాయి. మనం కుమ్యులేటివ్ పద్ధతిలో తీసుకోవడం జరుగుతుంది. అంటే ఒక సంవత్సరం ఎక్కువ తీసుకుంటే మరుసటి సంవత్సరం ఆ మేరకు తక్కువుగా తీసుకోవడం జరుగుతుంది. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో పెట్రోలు సెస్‌పై కేంద్రం నుండి మనకు రావలసింది రూ. 793 కోట్లు. దానికి గాను ఇప్పటికే మనం రూ. 637 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా రూ.160 కోట్ల విలువ గల బిల్లులు చెల్లించవలసి ఉంది. ఇంకా పనులు చేయవలసి ఉంది. ఎందుకంటే ఇది మార్చి నెలే. Still we have got one month more. వర్కింగ్ సీజన్ సాధారణంగా నవంబర్ నుండి జూన్ వరకు ఉంటుంది. జూన్, జూలై నెలలో వర్షాలు ప్రారంభం కాగానే పనులు ఆగిపోతాయి. ఇప్పుడు ఫిబ్రవరి నుండి జూన్ వరకు పనులు చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ పీరియడ్‌లో మనం తలపెట్టిన పనులు పూర్తి చేయడం జరుగుతుందని గౌ.సభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఎస్.....మినిస్టర్ ఫర్ ఎనిమల్ హజ్బెండరీ .....

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, ప్రొటెస్టు చేస్తాము.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ మీది కాబట్టి, ప్రొటెస్టు వైండింగ్ అప్ మీరు చేయండి. ముందు మిగతా సభ్యులు చెపుతారు.

SRI T. DEVENDER GOUD : My good friend Jeevan Reddy garu may be a good Lawyer but, his case is very bad. ఈరోజు ఆయన పూర్తిగా ఏదో రకంగా కన్విన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, వాస్తవాల్ని వారు అంగీకరించడం లేదు. ఫీల్డు లెవల్‌లో వాస్తవాలు ఇంకొక రకంగా ఉన్నాయి. ఈనాడు కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ హైవేస్‌కు సంబంధించినంత వరకు నిధులు తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమవుతున్నది. ఒకవైపేమో పెట్రోలు మీద సెస్ వేసి వేల కోట్ల రూపాయలు వసూలు చేసుకుని అక్కడ పెట్టుకుంటున్నారు. అక్కడ ఉన్న మంత్రివర్యులేమో డబ్బులన్నింటిని తమిళనాడుకు తీసుకునిపోతున్నారు. మన మంత్రులు కాని, ఇక్కడ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇంత మంది ఎం.పి.లను గెలిపిస్తే, ఆ మహానుభావులు ఏమి చేస్తున్నారో ఏమో తెలియదు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో మన నేషనల్ హైవేస్‌ను పట్టించుకోవడం లేదు. పైగా బి.ఓ.టి. పద్ధతిలో మనకు ఇస్తారు, ఫుల్ గ్రాంటుపైన చేసుకునే పనుల్ని తమిళనాడుకు ఇచ్చేస్తారు. అనేక సందర్భాల్లో ఇదే శాసనసభలో చర్చకు వచ్చినా ప్రభుత్వం ఏ మాత్రం ఇంతవరకు ఏమి చేయలేకపోతున్నది. అదే విధంగా ఈనాడు ఎన్నో రోడ్లు, ఒక్క రోడ్డు కాదు, ఆర్ అండ్ బి రోడ్లు ఏ విధంగా చూసినా దారుణంగా ఉంది. ఈ రోజుకి ఈ రోజు అయినవి కాదు. నాలుగు

సంవత్సరాల నుండి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నిర్లక్ష్యం చేయడం వల్ల నిధులు కేటాయింపు చేయకపోవడం మూలంగా, ఏదో కంట్రాక్టర్ల మీద నెపం వేసి, ధరలు పెరిగిపోయాయి అని కొన్ని రోజులు, కంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పి కొన్ని రోజులు ఈ విధంగా రోడ్లన్నింటిని సర్వ నాశనం చేశారు. విపరీతంగా రోడ్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మంత్రిగారు అంటున్నారు. నాణ్యత గల రోడ్లు వేయడం వల్లనే వాహనాల స్పీడ్ పెరిగి, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని అంటున్నారు....

మిస్టర్ స్పీకర్ : మీరు కేవలం ప్రొటెస్టు మాత్రమే చెప్పాలి. ఇన్ని వివరాలు అవసరం లేదు. మీ నిరశన తెల్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : రోడ్ల నిర్మాణంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. బ్రహ్మాండంగా వేశామని చెప్పుకుంటున్నారు కదా ! ఏ రోడ్డు ఉందో చూపించండి. కేవలం పులివెందుల నుండి కడప వెళ్లే రోడ్డు మాత్రం బ్రహ్మాండంగా వేసుకున్నారు. ఆరు లేన్ల రోడ్లు, నాలుగు లేన్ల రోడ్లు, రింగ్ రోడ్డులు అన్నీ బ్రహ్మాండంగా వేసుకున్నారు. సార్, నేను ముందే చెప్పాను. ఆ రోజు చెప్పాను, ఈ రోజు చెపుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ రోజు రోడ్డు మీద ప్రయాణం చేస్తే తెలుస్తుంది సార్. హెలికాప్టర్‌లో రోజూ తిరుగుతుంటే ఏమి తెలుస్తుంది? దేనికి కూడా నిధులు సరిగా కేటాయించడం లేదు. పనులు జరగడం లేదు. దాని ఫలితంగా ఈనాడు రోడ్లన్నీ సర్వనాశనం అయ్యాయి. పట్టించుకోని ఈ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 2006-07 సంవత్సరానికి గాను 195 పనులు మంజూరు అయితే అందులో 81 పనుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. మనకైతే కళ్లు తిరిగిపోతాయి సార్. 2007-08 లో 200 రోడ్లు మంజూరు అయితే, ఒక్క రోడ్డు పని కూడా ప్రారంభం కాలేదు. ఇవేవి కాకుండానే కేంద్రం డబ్బులిస్తుందా సార్? ఇచ్చిన డబ్బుల్ని జీర్ణించుకుంటేనే కదా సార్ కొత్తగా ఇచ్చేది. జీర్ణం కాకుండా ఇస్తే వీళ్లకు విరేచనాలు కావా? అందుకనే నీ అధికారులు ఏమి చేస్తున్నారు? మీ రెవ్యూ ఏమిటి? మీరేమి చేయదలచుకున్నారు? మీరు ఈ రాష్ట్రాన్ని రక్తసిక్తం చేసి , రోడ్డు ప్రమాదాలతో జనాభా తగ్గించుకోవాలనుకుంటున్నారా మీరు, మీ అధికారులు కలిసి. అసలు దానికి రీజన్స్ కావాలి. ఆ రీజన్స్ చెప్పాలి. రోడ్ల ప్రమాదాలు అత్యంత విపరీతంగా పెరిగిపోయాయి. మీకు మాత్రం దానిపైన ఆలోచనే లేదు. ఆర్ అండ్ బి అధికారులంటే మంచిగా పట్టు మంచం మీద పడుకునే బాపతుగా తయారయ్యారు. ఇంత కంటే కిరాతకం ఇంకేముంటుంది సార్? మద్రాసు వారికి నేషనల్ హైవేస్ కోసం రూ. 1500 కోట్లు పోయాయి. మా నేషనల్ హైవే 9 కు మాత్రం వినియోగదారుడే డబ్బులు కట్టాలంట. ఎన్.హెచ్. 7 కు వినియోగదారుడే డబ్బులు కట్టాలంట. కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 మంది ఎం.పి.లు, ఉత్తమ పార్లమెంటేరియన్లు, గొప్ప గొప్ప మంత్రులు . ఎవరి కోసమండీ మీరు ఎన్నికైంది? కనీసం ఇక్కడి ప్రజల్ని చూడరా? రాష్ట్ర ప్రజలే మీకు పట్టలేదా? ఢిల్లీ పోయిన తర్వాత ఢిల్లీ వ్యవహారాలే సరిపోయాయా మీకు? అందుకోసమని ప్రజల గురించి పట్టించుకోని ప్రభుత్వంగా, అక్కడ ఉన్న కేంద్ర మంత్రులు కాని, మన రాష్ట్ర మంత్రులు కాని, విశ్లేషించి డబ్బు తెచ్చుకోవడంలో అత్యంతగా ఘోరంగా విఫలమయింది. కనీసం ఇప్పుడైనా ఆలోచించండి. సార్, మా నేషనల్ హైవే మీద వెళ్లాలంటే, సందిగామ, చౌటుప్పల్ తప్ప, మిగతా రోడ్డు అంతా రక్తసిక్తం. మా రామయ్యగారు చెపుతున్నారు. మొన్న ఆ మధ్య యాక్సిడెంట్ జరిగి రోడ్డు మీద ట్రాఫిక్ జామ్

అయి తొమ్మిది గంటలపాటు రోడ్డు మీదే నిలబడిపోయారంట. ఇది మీకు ఖ్యాతా? అపఖ్యాతా? ఏ మాత్రం సిగ్గు పడవలసిన పని లేదా? జాతీయ రహదార్లు గాని, ఇతర రహదార్లు గాని పూర్తి చేయడంలో మన లెక్కలే అగుపడుతున్నాయి. 200 పనుల్లో ఒక్క పని సగం కూడా పూర్తి కాలేదు. మీరు చేస్తున్నది నిర్లక్ష్యం. ఎవరి పని వారు చూసుకుంటున్నారు. ఇది బాగోలేదు. మంత్రిగారు చాలా సమర్థవంతమైన మంత్రి. అందులో న్యాయవాది. కాని కేంద్రం నుండి వచ్చే నిధుల్ని రిసీవ్ చేసుకోవడంలో విఫలమయ్యారు. ఇదెట్లా అవుతుంది? ఒక లీటరుకు ఏడు రూపాయల పైన పన్ను కడుతున్నాము సార్. ఇంత కిరాతకంగా తయారయింది ప్రభుత్వం .....

మిస్టర్ స్పీకర్ : ఎస్...నర్సింహయ్యగారూ కేవలం ప్రొటెస్టు తెల్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది సరైన పద్ధతిగా లేదు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఏ మాత్రం ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఏదైనా సరే, రోడ్ల విషయంలో వారు చేస్తున్నది అతి దుర్మార్గమైన పరిస్థితి. ఈ దుర్మార్గపు పరిస్థితితో ప్రజలు అల్లాడిపోతున్నారు. పరిశ్రమలు పెరిగిపోతున్నాయంట. జిల్లాకు ఒక విమానాశ్రయం కట్టుకుంటారంట.....

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ కేవలం ప్రొటెస్టు చెప్పమంటే అన్ని వివరాలు చెప్పాలా?

శ్రీ నోముల నర్సింహయ్య : అందుకని ఈ విషయాలన్నింటిని ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరశనగా సిపిఎం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సిపిఐ(ఎం) పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రోడ్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధుల్ని రాబట్టుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ఆర్ అండ్ బి శాఖ పూర్తిగా విఫలం చెందింది.

ఉ .9 . 30

మన రాష్ట్రంలో 8 మంది కేంద్ర మంత్రులు, 36 మంది పార్లమెంట్ సభ్యులు ఉండి కూడా ఎందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం నుండి నిధులు రాబట్టుకోలేకపోతుంది ? మహారాష్ట్ర, రాజస్థాన్ మనకంటే ఎక్కువ నిధులు తెచ్చుకుంటున్నాయి . అవన్నీ మంత్రిగారిని ఒకసారి లెక్కలు చూపించమని అడుగుతున్నాను . ఈ రోజు ముఖ్యమంత్రిగారు కూడా పాదయాత్ర, రోడ్‌యాత్ర విడిచిపెట్టి గాలియాత్ర చేస్తున్నారు . కాబట్టి రోడ్ల పరిస్థితి రాష్ట్రంలో చాలా అధ్వాన్నంగా ఉంది . నేషనల్ హైవేస్‌కు మేము కేంద్రంలో అధికారంలో ఉన్నపుడు ఏ రకంగా నిధులు ఇచ్చాము? ఆ నిధులు ఖర్చుపెట్టుకోలేని అసమర్థత ఈ రాష్ట్రంలో పరిపాలన చేస్తుంది . కేంద్రంలో నిధులు రాబట్టుకోవడంలో రాష్ట్రం పట్ల సవతితల్లి ప్రేమ కేంద్రప్రభుత్వం అవలంబిస్తుంది . ఈ రోజు రాష్ట్రంలో రోడ్ల పరిసిఁతి చాలా అధ్వాన్నంగా ఉంది . మంత్రిగారు చాలా కొత్త నిర్వచనం చెప్పారు . రోడ్లు బాగా వేస్తే కొత్తగా ప్రమాదాలు అవుతాయిట . ఎక్కడికక్కడ రోడ్లు త్రవ్వి పెట్టండి . అసలు నిధులు ఇవ్వకండి . అసలు ప్రమాదాలు జరగవు . మంత్రిగారు కొత్త నిర్వచనం చెబుతున్నారు . ఆర్ అండ్ బి శాఖ వైఫల్యానికి

నిరసనగా, కొత్త రోడ్లు చేపట్టకపోవడానికి , రాష్ట్రంలోని రోడ్లన్నీ ఈ రోజు గోతులతో అధ్వాన్నంగా తయారయిన దానికి నిరసనగా బిజెపి తరపున వాకౌట్ చేస్తున్నాను .

(బిజెపి గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

MR.SPEAKER (To Sri Komireddi Ramlu): Even you want to register your protest?

SRI KOMIREDDI RAMLU: Sir, my protest is against the main opposition. Whatever has been done during their rule and whatever has been done by Dr.Y.S.Rajasekhara Reddy Garu and Sri T.Jeevan Reddy is visible. Definitely there is better work being done now. Only for the publicity sake, they are protesting and walking out. Now as far as getting grants is concerned, adequate grants have been brought by this Government. The Hon'ble Chief Minister and the Hon'ble Minister did their best to get the funds. Therefore, I protest against the walk-out of the main opposition.

(Sri Komireddy Ramulu resumed his seat)

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, రోడ్స్, భవనాలు శాఖ మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తుంటే చెవులో పువ్వులు తెచ్చి పెట్టినట్లుగా ఉంది . 2005-06 లో రు . 175 కోట్లు, 2006 - 07 లో రు . 55 కోట్లు, ఇది ఎందుకు రు . 55 కోట్లుగా తగ్గాయి అంటే, ఆ సంవత్సరం తక్కువ అయింది, ఈ సంవత్సరం ఎక్కువ గా మళ్లీ తీసుకుంటున్నాము, అని సమాధానం చెబుతున్నారు, పక్క రాష్ట్రాలలో తీసుకుంటే, లెక్కలు కావాలంటే తెప్పిస్తాము, రు . 300 కోట్లు, రు .400 కోట్లు , రు . 500 కోట్లు ఒక్కొక్క రాష్ట్రానికి సిఆర్ఎఫ్ క్రింద నిధులు తెచ్చుకున్నారు . మన రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడంలో మనం వైఫల్యం అయ్యాము, మనం సిగ్గుపడాల్సిన అవసరం ఉంది . దానికి బదులుగా మనం బాగా డబ్బులు తెచ్చుకుంటాము అంటే ఇది ఆఖరు సంవత్సరం, ఎన్నికల సంవత్సరం . ఎన్నికల వరాల బడ్జెట్, దానికి కేటాయించిన బడ్జెట్ సంవత్సరం . రోడ్లు బ్రహ్మాండంగా ఉంటేనే యాక్సిడెంట్స్ అవుతున్నా యని మంత్రిగారు చెబుతున్నారు . అసలు గుంతలు ఉన్నచోట ఎన్ని యాక్సిడెంట్స్ అయినాయో నేను స్వయంగా చూశాను, వారికి అనుభవం లేక కాదు . వారు రోజూ కూడా గ్రామాలలో తిరిగే మంత్రిగారు, వారికి బాగా తెలుసు . నాకు సమాధానం ఇవ్వడానికి ప్రయత్నం చేశారు . ప్రజలందరూ చూస్తున్నారు . గుంతలు పడిన దగ్గర కూడా యాక్సిడెంట్స్ కాబడి చనిపోయిన పరిస్థితి అర్థం చేసుకుంటే మంచిది . మన రాష్ట్రంలో కూడా రోడ్లన్నీ నిధులు రానందువలన సిఆర్ఎఫ్‌లో కూడా నిధులు ప్రాధాన్యతాక్రమంలో కేటాయించనందున, పక్షపాతంతో రాష్ట్రంలో నిధులు రోడ్లకు కేటాయించనందు వలన చాలారోడ్లు నడవడానికి వీలులేకుండా, రవాణాకు నోచుకోని పరిస్థితులలో అనేక రోడ్లు ఉన్నాయి . మేము ఆవేదన పడడం కాదు . ఇది అనేక లక్షలాదిమంది ప్రజల ఆవేదన . ఇంతే కాకుండా మన రాష్ట్రానికి రావలసిన నిధులు రావడంలేదని మనం ఆవేదన పడాలి . పక్కరాష్ట్రాల వారు మద్రాసుగానీ, మహారాష్ట్ర గానీ , బీహార్‌కు చెందినాయన ఉంటే ఆయన రైల్ బడ్జెట్ ఎక్కువ తీసుకుని పోతాడు . మద్రాసాయన రోడ్స్ మిస్టర్‌గా ఉంటే ఆయన రోడ్సు నిధులు తరలించుకుని పోతారు . మన దగ్గర ఎక్కువ మంది మంత్రులు, ఎంపిలున్నప్పటికీ నిధులు తేవడంలో విఫలం అవుతున్నారు . దానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం ఈ నిధులు రాబట్టడంలో విఫలం అయింది . అందువలన ఈ సిఆర్ఎఫ్ నిధులు రాబట్టడంలో విఫలమయినందున రోడ్లన్నీ అధ్వాన్నమైన పరిస్థితులలో ఉన్నాయి . రాకపోకలకు అసౌకర్యంగా ఉన్నాయి, ఈ రకమైన పరిస్థితులలో మంత్రిగారి సమాధానం అసంబద్ధంగా ఉంది .

కనీసం ఆత్మవిమర్శతో కూడుకున్న సమాధానంగా లేదు. మేము ఇచ్చిన ఫిగర్స్‌కు కూడా సరైన సమాధానం చెప్పలేదు. రహదార్లకు సంబంధించిన విషయంలో ఖచ్చితంగా ఈ సిఆర్ఎఫ్ క్రింద ఈ నామ్స్ క్రింద ఏదయితే వున్నాయో వీటిని ఖచ్చితంగా టేకప్ చేస్తామని చెప్పలేదు. నిధులు రాబడతామని కూడా సమాధానం చెప్పలేదు కాబట్టి ఈ రోడ్లన్నీ పూర్తి చేస్తారనే నమ్మకం, విశ్వాసం లేని పరిస్థితులలో, ప్రభుత్వం ఇప్పటికయినా కండ్లు తెరవాలని, తప్పనిసరిగా ఇప్పుడయినా, కేంద్రంపైన వొత్తిడితెచ్చి నిధులు రాబట్టాలి. ఆ నిధులు రాబట్టడంలో విఫలం అయినందుకు నిరసనగా సిపి ఐ పార్టీ వైపు నుండి నిరసన తెలుపుతూ, వాకౌట్ చేస్తున్నాను.

(సిపి ఐ పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

MR.SPEAKER: He is giving the entire information. Phase-I and Phase-II clubbed together.

SRI MOHD.ALI SHABBIR: The required figures district-wise is as per the Muslim population. The percentage of Hyderabad which is not included herein, is less as it is an Urban area. I too accept that the figure of Hyderabad is zero. No houses have yet been constructed in Hyderabad as Phase-I, II and III have not started yet. It is presently under survey. Third party verification is in progress. We have received about three and a half lakh applications, but they are under verification.

Apart from Housing, the Hon'ble Member has spoken about Pensions. In Pensions, Nalgonda 3,753, Khammam 617, Warangal 4,000, Karimnagar 22,000, Adilabad 5,000, Nizamabad 6,000, Medak 10,000, Hyderabad already existing 5,008, Rangareddy, Mahabubnagar 6,000, Kurnool 22,000…

SRI AKBARUDDIN OWAISI: Why should be listen to all these details. Let the Minister simply answer whether he will give 15% allocation to the Muslims or not? It is a simple question.

MR.SPEAKER: Will you please listen to me? I am trying to come to your rescue. Owaisi sab, you have told about certain figures which are not tallying with the figures given by the Hon'ble Minister. Minister can have a meeting with the Hon'ble Member. Minister Sir, you call for a meeting with him, sit with him and sort it out. Owaisi sab, your meeting will be arranged with the Minister. You can speak in the meeting.

SRI AKBARUDDIN OWAISI: 15% allocation has to be given to the Minorities in State Plan outlay. Let him tell whether he will give the money or not?

SRI MOHD.ALI SHABBIR: In Indira Awas Yojana scheme, there is no quota left after the saturation. All the applications received from Below Poverty Line persons are under saturation. Under JNNURM, construction of houses is in fast progress. As you have said in Urban, for Hyderabad …..

SRI AKBARUDDIN OWAISI: Let him clarify whether he is giving 15% allocation or not.

SRI MOHD.ALI SHABBIR: Sir, in many Departments, we have given more than 15% allocation for the Minorities.

MR.SPEAKER: Owaisi sab, first you wanted the Minister to tell about Housing, then you have requested for P.M's 15 Point Programme. Let the Minister complete his reply. Let him reply. If you are serious, listen as to what he is saying. He is trying to emphasize comprehensively on the various measures. Now your question is related to the 15 Point Programme. Whether the earmarked funds as per the 15 Point Programme have been given. On that, he is explaining in detail.

ఉ.10.30

SRI MOHD. ALI SHABBIR: Speaker Sir, Hon'ble Member has asked about Housing and Pensions. I have given district-wise details about the same. Yes, it is correct to say that in Hyderabad, Pensions, Housing and JNNURM scheme have not commenced, as a result of which the percentage here is less. I too agree with this. But the figures pertaining to other districts seem to be old. The figures which I am giving are up-to-date. You can check it up. Or else you can come to my Department. I will procure the same from other Departments and furnish you. In the same way, instructions have already been given for allocation of 15% to the Minorities.

SRI AKBARUDDIN OWAISI: Sir, I request you to please return me my papers.

MR.SPEAKER: Owaisi sab, your papers are right now in my custody. I will send it to you. Please wait a minute.

SRI MOHD. ALI SHABBIR : Speaker Sir, Instructions were already given to allocate 15%. For implementation of the guidelines issued by Govt. of India Departments, we are continuously pressurizing our Departments. I am sure that a meeting will be convened as early as possible to discuss the P.M.'s 15 Point Programme, wherein 16 departments are involved. We will issue an amendment regarding the Nodal Agency through Principal Secretary to Govt., Minorities Welfare Department to be nominated as Nodal Agency Officer.

MR.SPEAKER: Minister sab, will you call for a meeting?

SRI MOHD. ALI SHABBIR: Yes I will call for a meeting as per your instructions. After taking the information available with him, I will try to satisfy him as much as possible. If in any districts, the figures are less, we will give instructions to the concerned District Collectors to cover up the required percentage.

(Interruptions from Sri G.Kishan Reddy)

MR.SPEAKER: Kishan Reddy garu, will you please sit down? Owaisi Sab, will you also please sit down? Now, you have raised a lot of issues which the Minister has addressed. The Minister has assured the House that he will call for a meeting and you can attend the meeting where the 15 Point Programme can be sorted out with the Minister. Whatever issues you have raised, the Minister is trying to tackle it and instructions will also be given to ensure it.

SRI AKBARUDDIN OWAISI: The most important question is that for these departments, total State Plan outlay is Rs. 7128.71 crores. 15% share is Rs. 1069.30 crores. Are you going to give this money? Are you going to compulsorily spend this money on Minorities or not? This is the most important thing.

The second thing is that on my information, remarks were passed.

MR.SPEAKER: Now a meeting is being convened to sort out these issues. You will have the opportunity. The figures given by you are also right.

SRI AKBARUDDIN OWAISI: I just want to read out a letter for you Sir which you have read it. I was requesting you to please give a ruling, and inform this House whether the paper which I have given is right or wrong.

MR.SPEAKER: The papers and figures given by you are also correct. I am not saying that the paper given by you is wrong. You have given me a paper which was furnished by the Government. The Minister's reply is the updated one. What the Minister is replying today, he is speaking on today's position. That is the question here. You are telling that houses have not been constructed. Minister has said that some houses have been constructed. If there is a dispute on that, he has called a meeting. Now we will leave it here. The Question Hour cannot continue like that.

SRI AKBARUDDIN OWAISI: The figures given by the Minister should tally.

MR.SPEAKER: If you want to add something, please conclude.

SRI AKBARUDDIN OWAISI: Sir, what I am trying to tell is that the figures given by the Government are wrong. Muslims have got only 4.5% in Housing. For Slum Development through JNNURM, not a single paisa has been given. Nothing is being done for the upliftment of Urdu language. Urdu schools are shutting down, there is no teaching staff over there. Muslim percentage in the recent recruitment is only 3.5%, in distribution of lands it is only 1%, in employment it is only 3.5%. Where are we getting justice? Minister has spoken about reservations. Where are we getting the reservations? The funds which are supposed to be received are not forthcoming. Muslims are being given only assurance. 15% funds are to be given to the Minorities. C.M. is present here. He should rise to the occasion and say yes, we would monitor and see that the Muslims will get due justice and 15% funds will be allocated to the Minorities in the Prime Minister's 15 Point Programme. If my figures are wrong, then House Committee can be constituted. We will go and see the number of houses given to the Muslims.

MR.SPEAKER: Owaisi Sab, the same issue is getting repeated. Minister Sir, you along with the Hon'ble Member may arrange a meeting and sort out the issue.

SRI MOHD.ALI SHABBIR: Speaker Sir, Congress Party has also taken a note of the figures being given by the Hon'ble Member.. Under the leadership of our Chief Minister, Sri Y.S.Rajasekhar Reddy, the first step which we have taken is giving of 5% reservations to Muslims in the first two months after assuming power, as the percentage of Muslims in employment and education is less. Taking this into consideration, the Hon'ble Chief Minister has given reservations. You know very well, what has happened in the Court. Then, after passing the Bill in this Assembly, we have given 4% reservations to Socially Backward Muslims, due to which 6,000 Muslims are getting admissions in MBBS, Engineering, MBA, MCA etc. Apart from this, they are getting employment in Government jobs. Hon'ble Chief Minister has told me that Govt. jobs are likely to arise on a very large scale. In Police Dept., 37,000 vacancies are arising.

MR.SPEAKER: Minister Sir, you along with the Hon'ble Member, please try to speak only on the Prime Minister's 15 Point Programme. No more on this.

SRI MOHD.ALI SHABBIR: Sir, I will take only two minutes. Hon'ble C.M. has said that the percentage of Muslims in employment is less. Govt. of A.P. is taking up recruitment drive on a very large scale. If minorities students do not get a chance now, when will they get a chance? Hence, Govt. of A.P., in consultation with the Advocate General, have given 4% reservations to Muslims. In the first batch of our APGENCO, out of 204 vacancies, 6 candidates were selected on reservation basis and 7 candidates were selected on the basis of merit. 7.5% were selected as Engineers. I agree with you that the percentage of Muslims in employment is less. That is the reason why we are giving reservations to Muslims, so that the percentage of Muslims in employment is enchanced. Today, we are giving Rs.125.00 crores as scholarships to Minorities to improve their educational standards. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 125 కోట్ల రూపాయలు

మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాం. మైనారిటీల బడ్జెట్‌లో 75 శాతం విద్యకే కేటాయిస్తున్నాం . సచార్ కమిటీ కూడా అదే చెప్పింది.

(Interruptions from Sri Akbaruddin Owaisi)

డబ్బులు ఇవ్వాలని ఎక్కడా లేదు. భారత ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శక సూత్రాలలో కేంద్ర ప్రభుత్వ నిధుల్లో 15 శాతం కేటాయించాలని చెప్పింది. భారత ప్రభుత్వ పథకాల్లో అనగా సర్వశిక్షా అభియాన్‌లో నూటికి నూరు శాతం చేస్తున్నాం.

(Interruptions from AIMIM Members)

అలాగే ఐసీడీఎస్‌లో 21 శాతం ఇస్తున్నాం. భారతదేశంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేని నిధులు మైనారిటీ సంక్షేమం గురించి

(Interruptions from Sri Akbaruddin Owaisi)

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్ః అధ్యక్షా, వారు పదిహేను శాతం అడుగుతున్నారు. మేం వంద శాతం చేస్తున్నాం. మేం శాచ్యురేషన్ అంటున్నాం. గృహనిర్మాణంలో వంద శాతం, పెన్షన్లలో వంద శాతం, ఉపకారవేతనాలలో వంద శాతం ఇస్తున్నాం.

ఉ. 10.40

MR. SPEAKER : Owaisi sab, just a minute. Hon'ble Chief Minster will reply.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, let the C.M. say that he will release the funds. Let him issue orders for giving 15% to the Minorities in Prime Minister's 15 Point Programme Sir.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూల్)ః సార్, వారు క్వశ్చన్ సరిగ్గా డీల్ చేయడం లేదు. ఆన్సర్ సరిగ్గా ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు శ్రీ నాగం జనార్దనరెడ్డి గారి నుంచి అంతరాయం)

MR. SPEAKER: Janardhana Reddy garu... it is a serious question, ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ అవుతున్నారు. దానికి why all the side comments, please leave it.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి ః సార్ వాళ్లకు చెప్పండి (కాంగ్రెసు పార్టీ సభ్యులనుద్దేశించి), నేను అనడం లేదు.

MR. SPEAKER : For every-one-else.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఈ విషయంలో అనవసరంగా అజిటేట్ కావాల్సిన పరిస్థితి నాకైతే ఏమీ కనబడటం లేదు. నిజంగా మైనారిటీస్ వెల్ఫేర్ విషయంలో ఈ ప్రభుత్వానికి వున్నంత చిత్తశుద్ధి ఇంతకుముందు ఏ ప్రభుత్వానికీ లేదని చూపించిన ప్రభుత్వం మాది. మాటల్లో కాదు, చేతల్లో చూపించాం.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మీకొక విషయం మనవి చేయాలి. మేము అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి సంవత్సరంలో మైనారిటీలకు సంబంధించిన మొత్తం స్కాలర్‌షిప్పులు ఎంతో తెలుసా అధ్యక్షా? మొత్తం స్కాలర్‌షిప్పులు కేవలం రు. 4 కోట్లు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మొత్తం మైనారిటీల సంఖ్య 9 శాతమో, 10 శాతమో వుంది..... 9.2 శాతం మైనారిటీల సంఖ్య వుంది.

SRI. AKBARUDDIN OWAISI: Sir, Muslims are 9.2 per cent and the Minorities are 11 per cent. He is giving a wrong percentage.

DR. Y.S. RAJASEKHARA REDDY : O.K. No, No. There is not of much difference. You are telling that total minorities percentage in the State is 11 per cent, out of which Muslims are 9.2 per cent. The other 1.8 per cent is other minorities. Fine, I have got no dispute about it. అధ్యక్షా, ఇంతమంది మైనారిటీలు వున్నపుడు, ఇంతమంది మైనారిటీలకు సంబంధించిన మొత్తం బడ్జెట్‌లో ఆ స్కాలర్ షిప్పులకు వున్న కేటాయింపులు కేవలం రు. 4 కోట్లు. ఈ స్కాలర్‌షిప్పులు కూడా ఎంత అన్యాయంగా వుండేవంటే, సంవత్సరానికి ఒక్కొక్క విద్యార్థికి వందో, రెండు వందల రూపాయలో వచ్చేది. సంవత్సరానికి వచ్చే స్కాలర్‌షిప్పు వందో, రెండు వందలో అయితే, ఆ స్కాలర్‌షిప్పు మొత్తాన్ని వసూలు చేసుకోవడానికి తిరిగే ఖర్చులకు కూడా అది చాలాని పరిస్థితిలో వుండేది. ఏది ఏమైనా కూడా దీన్ని శాచ్యురేషన్‌కు తీసుకుపోవాలని నిర్ణయించుకున్నాం. ఒకే సంవత్సరం శాచ్యురేషన్‌కు తీసుకొనిపోయే పరిస్థితి కోసం ప్రయత్నం చేసినా కూడా వీలు కాలేదు. మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ఈ స్కాలర్‌షిప్పులకు సంబంధించిన మొత్తం కేటాయింపులు రు. 4 కోట్లు అయితే, రెండవ సంవత్సరంలో దానిని రు. 10 కోట్లు చేసాం, మూడవ సంవత్సరంలో దానిని రు. 33 కోట్లు చేసాం, నాలుగవ సంవత్సరంలో రు. 90 కోట్లు చేసాం, ఈ సంవత్సరం అంటే వచ్చే ఏప్రిల్ నుంచి మొదలయ్యే సంవత్సరానికి బడ్జెట్‌లో రు. 125 కోట్లు కేవలం స్కాలర్‌షిప్పులకు ఏర్పాటు చేసుకున్నాం. అధ్యక్షా, రు. 4 కోట్లు ఎక్కడ, నాలుగు సంవత్సరాల తరువాత రు.125 కోట్లు ఎక్కడ.. మొట్టమొదటగా భారతదేశంలో ఏ ఇతర రాష్ట్రమైనా ఇంత పెద్ద ఎత్తున మైనారిటీలకు సంబంధించిన బడ్జెట్ పెంచింది ఏదైనా వుందంటే, నేను మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రానికి సంబంధించిన మైనారిటీ ఎమ్.ఎల్.ఏలు అందరూ కూడా, ఈ సభ కాదు అధ్యక్షా, పక్క సభ కూడా, ఈ రాష్ట్రంలో వున్న మైనారిటీ ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సి.లు అందరినీ కూడా మీరు ఏ రాష్ట్రానికి పంపిస్తామంటే ఆ రాష్ట్రానికి పంపించి, మనకంటే ఎక్కువగా మైనారిటీలకు మేలు ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో జరుగుతూ వున్నా కూడా, వారికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులు మన రాష్ట్రం కంటే ఎక్కువ ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో చేస్తూవున్నా కూడా, నేను అటువంటి మేలు ప్రతిదీ చేయించడానికి సిద్ధంగా వున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మొత్తం భారతదేశంలో, ఏ ఇతర రాష్ట్రానికి సంబంధించిన చోట అయినా సరే I am ready. ఈ రాష్ట్రంలో మైనారిటీలకు సంబంధించి శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ ఇంతకు ముందు ఎప్పుడైనా వున్నదా?

(ఈ సమయంలో 'అన్నీ శాచ్యురేషనే' అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన రెడ్డి అన్నారు)

చేస్తున్నాం, ధైర్యంగా చేస్తున్నాం కాబట్టే ధైర్యంగా చెప్పగలుగుతున్నాం నాగం జనార్ధనరెడ్డి గారూ.... మీకు ఎప్పుడూ శాచ్యురేషన్ అనే పదం తెలియదు, శాచ్యురేషన్ స్పెల్లింగ్ తెలియదు, అందరికీ మేలు చేయాలన్న ఆలోచనలు మీకెప్పుడూ పొరపాటున కూడా రాలేదు. అధ్యక్షా, మేము చేసాం కాబట్టే ధైర్యంగా

చెప్పుకుంటున్నాము. నిజంగా అడుగుతున్నా, ఈ శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ ఇంతకుముందు 60 సంవత్సరాలేమో అవుతున్నది ఆంధ్రప్రదేశో, అంధ్ర రాష్ట్రమో, లేక నిజాం రాష్ట్రమో ఏర్పడి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి కూడా 51 సంవత్సరాలయ్యింది. ఇంతవరకూ గడిచిన రెండు సంవత్సరాల క్రితం వరకూ ఈ శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ ఏ ఒక్కరోజైనా పరిపాలనలో వుందేమో చెప్పండి. ఇంతమంది గౌరవ శాసన సభ్యులు వున్నారు కదా, మీరూ వున్నారు కదా, ఇంతకుముందు ఎప్పుడైనా కూడా, ఏ సమస్య అయినా కూడా ఈ శాచ్యురేషన్ అనే ఆలోచన వచ్చి వుండేదా? వచ్చిందా అధ్యక్షా?

మరీ ముఖ్యంగా మైనారిటీలకు సంబంధించి ప్రత్యేకమైన మేలు చెయాలనే ఉద్దేశంతో మేము ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు దయచేసి గమనించండి. ఎన్నికల కంటే ముందు మేము వాగ్దానాలు చేసాం. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే, తప్పనిసరిగా మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తాం, ఆ 5 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన ఇంతకుముందు ప్రభుత్వాలను మేము చూశాం . ఇంతకు ముందు వున్న ప్రభుత్వాలకు ఎన్నికల కన్నా ముందు వాగ్దానాలు నిలబెట్టుకోవడమో, లేకపోతే పునాది రాళ్లు వేయడమో, మళ్లీ ప్రజలను మోసం చేయడమో అలవాటైపోయింది. కానీ, మేము అధికారంలోకి వచ్చిన వెనువెంటనే రెండు, మూడు మాసాలు కూడా తిరక్కుండానే మైనారిటీలకు సంబంధించి 5 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అనుకున్నాం, మాట చెప్పాం, ఆ మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం మాది అవునా? కాదా అనే విషయాలను అడుగుతున్నాను.

(శాచ్యురేషన్ పేరుతో అవినీతి అయ్యింది అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్థన రెడ్డి అన్నారు)

2004 వ సంవత్సరం మే నెలలో మేము అధికారంలోకి వచ్చాము. I think జూన్, జూలైలో అనుకుంటాను. జూలై నెలలోనే దీనికి సంబంధించిన 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, మేము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే డాక్టర్లను గాని, ఇంజనీర్లను గాని, కొత్తగా ఈ 5 శాతం రిజర్వేషన్ల ప్రకారం కొన్ని వేల మంది ఇంజనీర్లను, కనీసం మూడు, నాలుగు వందల మంది డాక్టర్లను, బిడిఎస్‌లను ప్రత్యేకంగా ఈ 5 శాతం రిజర్వేషన్ల క్రింద చేయించిన ఘనత ఇంతకుముందు ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో 50, 60 ఏళ్ల చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాను. ఇది మేమూ, మా ప్రభుత్వం చేసిందనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

అధ్యక్షా, సరే 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చాము. మేము రిజర్వేషన్లు ఇచ్చిన తరువాత - Thanks to our BJP friends, ఆ రిజర్వేషన్లు మళ్లా కోర్టులకో, అక్కడకో, ఇక్కడకో పోయి ....

(ఈ దశలో 'సార్ సెంట్రల్ అఫిడవిట్ ఏమయ్యింది?' అని తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ అన్నారు)

వస్తానయ్యా, అది కావాలంటే దాని గురించి కూడా మాట్లాడతాము. ఏదోఒకవిధంగా దాన్ని ఆపించారు. సరే కోర్టులో ఆగిపోయిందని చెప్పి, మేమేమన్నా పూరుకున్నామా అధ్యక్షా. జనరల్‌గా ఎప్పుడైనా ఇటువంటిని కోర్టులో అగిపోతే మేమేం చెయ్యాలి, బడకిందేసి కోర్టులో ఆగిపోయింది మేమేం చేద్దామని చెప్పి చాలా రోజులుగా, చాలాసార్లు ఇటువంటి సందర్భాలలో చాలా ప్రభుత్వాలు చేసిన పరిస్థితులు చూసాము. కానీ మా చిత్తశుద్ధిని దయచేసి గమనించమని కోరుతున్నాం. మేము ఒకవేళ 5 శాతం రిజర్వేషన్లు ఇప్పించకపోయినా

కూడా, హైకోర్టుకు సంబంధించి ఏఏ విధమైన తప్పులు పట్టిందనే విషయాన్ని గమనించి, మళ్లీ అటువంటి తప్పులు దొర్లకుండా కృష్ణన్ గారు అని ఢిల్లీలో బాగా మంచి నిపుణుడు, ఈ మైనారిటీలకు సంబంధించి, బిసి రిజర్వేషన్‌లకు సంబంధించి ఏవిధమైన మేలు చెయ్యాలనే దానిలో మంచి నిష్ణాతుడాయన. ఆయన్ను తీసుకొని వచ్చి, ఆయనతో ఒక రిపోర్టు యిప్పించుకుని, బిసి కమిషన్ ద్వారా మళ్లీ ఆ రిపోర్టును స్టడీ చేయించి, కోర్టు ఏవైతే తప్పులున్నాయని చెప్పిందో, ఆ తప్పులన్నీ కూడా మళ్లీ అధిగమించి, మళ్లీ చట్ట ప్రకారం 5 శాతం కాకపోయినా, కనీసం 4 శాతమైనా ఇప్పించిన ఘనత మా ప్రభుత్వానిది కాదా? అని అడుగుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఎవరున్నారు అధ్యక్షా? ఇంతకుముందు మైనారిటీలకు ప్రయోజనాలు కల్పించాలని చెప్పి చేసిందెవరు? ఆ విధంగా మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లయినా కల్పించి, ఉద్యోగాలు కూడా యిప్పించాం. మొన్ననే ఎలక్ట్రిసిటి బోర్డులో అంటే డిస్కామ్ కానివ్వండి, ట్రాన్స్‌కో కానివ్వండి, జెన్‌కోలో కానివ్వండి. వీటిలో మామూలుగా జరిగిన సెలక్షన్స్‌లో, అంటే జనరల్ కేటగిరీలో 9 మంది సెలక్ట్ అయితే, I am subject to correction అధ్యక్షా, అంతకంటే ఒకరు రిజర్వ్ కేటగిరీలో ఈ నాలుగు శాతం రిజర్వేషన్ వుంటుంది కాబట్టి దానికి రెట్టింపు సెలక్ట్ అయ్యారు.

(ఈ దశలో " లేదు, రెట్టింపు కాలేదు సార్, ఎనిమిదే సార్" అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు డి. నరేంద్ర కుమార్ అన్నారు)

అవును రెట్టింపయ్యారు. సరే, నువ్వు కరెక్ట్ ఫిగర్ చెప్పయ్యా, లేచి చెప్పు, నాది కరెక్ట్ ఫిగర్ అటో ఇటో వుంటుంది, he will be knowing correct.

ఉ. 10.50

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : 204 ఖాళీలు వుంటే ఫిలప్ చేసారు. దాంట్లో as per the E-group అంటే sociallly backward muslims E-group కు 4 శాతం అంటే 8 మంది. 8 మంది మెరిట్‌లో సెలక్ట్ అయినా ఇంకా అదనంగా ఏడుగురు విద్యార్థులు వున్నారు అంటే 17. డిస్కామ్, ఎస్‌పిడిసిఎల్, తిరుపతిలో 19 ఖాళీలు వచ్చాయి. దాంట్లో మాత్రం మెరిట్‌లో ఒక్కరూ రాలేదు, కానీ రిజర్వేషన్‌లో మాత్రం ఇద్దరు అభ్యర్థులు వచ్చారు. ఒకవేళ రాజశేఖర రెడ్డి గారు రిజర్వేషన్ కల్పించకుంటే ఆ ఇద్దరు విద్యార్థులకు కూడా రాకపోయి వుండేది. ఇక్కడ 8 రాకపోవచ్చు.....

(ఈ దశలో సార్ 15 శాతం బడ్జెట్ సార్ అంటూ ఏఐఎంఐఎం గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు)

అధ్యక్షా, దాంట్లో ఇంజనీరుగా సెలక్ట్ అయిన ఒక విద్యార్థి ఏమన్నాడంటే మా నాన్నకు చిన్నప్పటి నుంచి ఒక కల వుండేది. ఆయన కేవలం లైన్‌మెన్, నెల్లూరులో వుంటాడు. మా నాయన ఏమన్నాడంటే కొడుకా నువ్వు ఎట్టి పరిస్థితులలో ఇంజనీరు కావాలి, నిన్ను ఎట్టి పరిస్థితులలో చదివిపిస్తాను, నేను లైన్‌మెన్‌గా వున్న ఇదే కంపెనీలో నువ్వు ఇంజనీరు అయ్యి రావాలి అని అన్నాడని, ఈ రోజు ఆ అబ్బాయి ఏమన్నాడంటే కేవలం గౌరవ ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ వల్ల ఈ రోజు మా నాన్న కన్న కలను నేను పూర్తి చేసి, ఇంజనీరుగా అదే ఎస్‌పిడిసిఎల్ కంపెనీలో, మా నాయన లైన్‌మెన్‌గా పనిచేస్తున్న కంపెనీలోనే as an Engineer గా అపాయింట్ అయ్యే అవకాశం గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చారనే విషయం ఎప్పటికీ మరువను, అని అలాంటి సెంట్‌మెంట్‌తో, అటాచ్‌మెంట్‌తో ఆ రోజు అతని మాటలు వున్నాయి.

మరొక నల్గొండకు చెందిన అమ్మాయిని చూస్తే, వాళ్ల నాన్న రిటైర్డ్ హవాల్దార్. ఆ పిల్ల ఏమందంటే, నేనెప్పుడూ కూడా జీవితంలో ఊహించలేదు, ఒక హవాల్దార్ బిడ్డనైన నేను ఇంజనీరుగా అపాయింట్ అవడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి కూడా తెలియదు, పులివెందుల నుంచి కూడా ఒక అబ్బాయి వచ్చి మా నాన్న కానిస్టేబుల్ సార్....

శ్రీ నాగం జనార్ధనరెడ్డి : సార్ డోలు ఒకటి తెప్పించండి సార్, ఇది షార్ట్ డిస్కషనా సార్, ఏమిటిది?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :నేను కానిస్టేబుల్ కొడుకును, మా నాన్న ఎంతో కష్టపడి నన్ను ఎం.టెక్. చేయించాడు. ఇవాళ కానిస్టేబుల్ కొడుకునైన నేను ఒక ఇంజనీర్‌గా జెన్‌కోలో అపాయింట్ అయ్యానంటే, అది కేవలం కాంగ్రెసు ప్రభుత్వం, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కల్పించిన రిజర్వేషన్ల వల్ల అయ్యిందని చెప్పాడు.

MR. SPEAKER : Owaisi Saab, you wanted the Chief Minister to respond, that is why CM garu is responding.

SRI. AKBARUDDIN OWAISI : 15 per cent is supposed to be allocated for the Muslim Minority.

DR. Y.S. RAJASEKHARA REDDY : I will come to that also. అధ్యక్షా, ఈ 4 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కూడా కల్పించిన ఘనత 60 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదట ఈ కాంగ్రెసు ప్రభుత్వానిది అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. వాళ్లను చూస్తే ఎంత సంతోషం అధ్యక్షా. కేవలం ఈ రిజర్వేషన్ల వల్ల మాకు ఉద్యోగాలు వచ్చాయి, ఈ రిజర్వేషన్లే లేకపోతే మాకు ఉద్యోగాలు రావడానికి అవకాశం లేకుండా వుండేది అని వారు అంటుంటే, నిజంగా అటువంటి బీదవాళ్లకు, సామాజికంగా వెనుకబడ్డ వాళ్లకు ఏదోఒకవిధంగా మేలు చేసే పరిస్థితి మేము క్రియేట్ చేసామని చెప్పనంటే, అటువంటి పరిస్థితులు చూస్తుంటే ఒక్కొక్కసారి అనిపిస్తుంది మా జన్మ నిజంగా సార్థకమయ్యింది అనిపిస్తుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇవాళ శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్‌లో హౌసింగ్ తీసుకున్నాం. హౌసింగ్‌కు సంబంధించి నేను ప్రత్యేకంగా గౌరవ సభ్యులను కోరుతున్నాను, ఏ ఒక్కచోటైనా ఇందిరమ్మ ఫేజ్ 1 లో ఏఏ గ్రామాల్లో, ఏఏ పట్టణాల్లో తీసుకున్నామో, ఆ వార్డులలో ఫేజ్ 1గాని, ఫేజ్ 2 గాని ఏ ఒక్క మైనారిటీ అయినా కూడా అర్హత గల వారికి రాకపోతే దయచేసి ఆ పేర్లు మాకివ్వండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : సార్ ఒక్కరికి కట్టలేదు, ఒక బ్రాహ్మణుడు సెలక్ట్ అయ్యాడు.

సార్, ఇందిరమ్మ ఫేజ్ 1 లో 19 లక్షల ఇళ్లు మంజూరయ్యాయి, ఆ 19 లక్షల్లో ఇప్పటికి కేవలం రు. 14 లక్షలో, రు. 15 లక్షలో కట్టారు. ఇంకో నాలుగు, ఐదు లక్షలు కట్టవలసిన అవసరముంది, for various reasons ఇంకా పూర్తి కాలేదు. ఆ పూర్తి చేసుకోలేని వాళ్లలో చాలా మంది అన్ని కులాలకు సంబంధించిన వారు వుంటారు. షెడ్యూల్డ్ కులాల వారు వుంటారు, షెడ్యూల్డ్ తరగతుల వారు వుంటారు, వెనుకబడిన కులాల వారు వుంటారు, మైనారిటీల వాళ్లు వుంటారు. ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రకులాల వారు వుండవచ్చు, ఆ కులాలకు సంబంధించిన వారు ఎవరైనా వున్నా వారికి కూడా గవర్నమెంట్ నుంచి కట్టించే ప్రయత్నం చేస్తాము. ఎందుకంటే అందరికీ ముందు మేమే కట్టించడం మొదలుపెడితే వాళ్లంతట వాళ్లు కట్టుకొనే ప్రయత్నమే చేయరేమోనని అనుకున్నాం. ఎందుకంటే ఈ ఇళ్లు కట్టే కాన్సెప్ట్ ఏమంటే లబ్దిదారులు వాళ్ల ఇల్లు వాళ్లే

కట్టుకోవాలనే కాన్సెప్ట్. లేదు, ఇదంతా మేమే గవర్నమెంట్ తరపున కట్టిస్తే, ఏ చిన్న క్వాలిటీ ప్రాబ్లెం వచ్చినా, లేకపోతే ఇంకొక ప్రాబ్లెం వచ్చినా మమ్మల్ని అంటారనే ఉద్దేశంతో ఇటువంటి ఆలోచన కొంచెం నిదానంగా చేస్తున్నాం. ఇందిరమ్మ మొదటి విడతలో ఎవరెవరైతే ఇంకా కట్టుకోలేకుండా వున్నారో, ఇప్పటికి దాదాపు రెండు సంవత్సరాలు అయ్యింది వారికి ఇళ్లు సాంక్షన్ చేసి. రెండు సంవత్సరాలలో కూడా ఎవరెవరు కట్టుకోలేకుండా వున్నారో, వారికి ఏవిధంగా కట్టాలనే దానికి ఈ సంవత్సరం తప్పకుండా ఏర్పాటు చేస్తాం. ఇందిరమ్మ మొదటి విడతకు సంబంధించి ఇళ్లు పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానిది. తప్పకుండా పూర్తి చేస్తాం. మా ఆలోచన ఏమంటే ఇళ్లు సాంక్షన్ అయినవాడు ఇళ్లు కట్టుకోవాలి. ఒకవేళ తను కట్టుకోలేని పరిస్థితుల్లో వుంటే, ఆ కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడానికి మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు, తప్పకుండా తీసుకుంటాం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

('సార్, సాంక్షన్ చేశారు తరువాత కట్టుకోలేకపోతే క్యాన్సిల్ చేసారు' అంటూ తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్థనరెడ్డి అన్నారు)

ఆ విధంగా ఏ ఒక్క వర్గానికైనా కూడా ఇవ్వలేకపోతే.....

(ఇవ్వలేకపోతే ఏమిటి? శిక్ష వెయ్యాలి అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

తప్పకుండా ఇళ్లు పూర్తి చేయించే ఏర్పాటు చేస్తాను. అదేగాక, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించి ఎన్ఆర్ఇజిపిలో ఎంతైతే వాళ్లకు రావలసిన పర్సంటేజి జనాభా ప్రాతిపదికన కూడా నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీంలో 2.32 శాతం మైనారిటీలు మాత్రమే పని చేసారు అని వుంది. అట్లాగే స్వర్ణజయంతి, స్వరోజ్‌గార్ యోజనలో కూడా 2.35 శాతం వరకే పనిచేసారు అని వుంది. అధ్యక్షా, ఒకటి గమనించాలి. మైనారిటీలు ఎక్కువగా పట్టణాలకు సంబంధించిన వారు వుంటారు. పట్టణాల్లో ఎక్కువ వుంటారు కాబట్టి, ఇందులో పర్సంటేజి తక్కువగా వుంది. జనరల్‌గా వారు చేసేది వ్యాపారం not agricultural labour. వ్యవసాయం చేయరు, ఏదో చిన్నదో, పెద్దదో వ్యాపారమో లేకపోతే ఆటోమొబైల్ ఫీల్డ్‌లోనో, లేకపోతే చిన్న చిన్న వ్యాపారాల్లోనో, అంగడో,గింగడో ఏదోఒకటి పెట్టుకొని బ్రతుకుతూ వుంటారు. ఆ విధంగా ఎన్ఆర్ఇజిపిలో 2.32 శాతం మాత్రమే వుందంటే అది గవర్నమెంట్ తప్పు కాదు. వాళ్లు గ్రామాల్లో ఉండకపోవడం ఒక కారణమైతే, రెండవది వాళ్ల వృత్తి అంటే అగ్రికల్చర్ లేబర్ కాకపోవడం మరొక కారణం. ఆ విధంగా తక్కువ వుంది కాని, మరొక విధంగా కానే కాదు. మా వరకు ఈ శాచ్యురేషన్ అనే కాన్సెప్ట్ పెట్టుకున్న తరువాత, ఎవ్వరికైనా అర్హత వుండి కూడా పెన్షన్లు రాకపోతే మాకు చెప్పండి, అటువంటి వాళ్లకు పెన్షన్లు ఇస్తాం. ఇల్లు ఎవరికైనా అర్హత వుండి రాకపోతే మాకు చెప్పండి, వాళ్లకు ఇల్లు సాంక్షన్ చేయించే ఏర్పాటు చేస్తాము. ఇంకా అధ్యక్షా, ఈ మధ్య కాలంలో అర్బన్ ఇందిరమ్మ అని మొదలుపెట్టాం కదా, ఈ అర్బన్ ఇందిరమ్మలో పావలా వడ్డీకిచ్చే రుణాలు గడిచిన సంవత్సరం మొదలుపెట్టాము, చాలా పెద్ద ఎత్తున చేస్తున్నాము. 3 సంవత్సరాల కల్లా, ఇది ఈ రాష్ట్రంలో మైనారిటీ వర్గాలకు సంబంధించి, ముస్లిం వర్గాలకు సంబంధించిన ఒక్క మైనారిటీ కూడా ఈ కవరేజ్‌లో లేకుండా పోయే పరిస్థితి వుండదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, నేను స్వయంగా మహబూబ్‌నగర్‌కు పోయాను, మహబూబ్‌నగర్‌లో ఒక్క స్లమ్‌కు సంబంధించి ఒక్కొక్క ఇందిరమ్మ సంఘానికి

ఉ.11.00

రు.5 లక్షల చొప్పున 20 సంఘాలకు కోటి రూపాయల రుణాలు ఇప్పించే ఏర్పాటు చేశాం. వాళ్లకి సంబంధించి ప్రైవేటు బాకీలు కట్టుకోండి, మిగిలిన డబ్బుతో పావలా వడ్డీకి సొంత వ్యాపారాలు చేసుకోండి. వాళ్లు సక్రమంగా 20 లక్షల రూపాయలు వెనక్కి కడితే మళ్లీ పది లక్షల రూపాయలు ఇప్పించే ఏర్పాటు చేస్తాం . ఆ పది లక్షలు కడితే రు.20 లక్షలు ఇప్పించే ఏర్పాటు చేస్తాం . ప్రతి మహిళా కూడా లక్షాధికారి కావాలనేది మా ఆలోచన. ఇందులో మైనారిటీలు లేకుండా పోయే సమస్యే లేదు. I will request the Minorities Welfare Minister to call a meeting of all the Minority M.L.As. ఇంకా ఎక్కడైనా చిన్నా, పెద్దా మైనారిటీ సమస్యలు ఉండి, వాళ్లకు ఇంకా చెయ్యవలసిన మేలు ఎక్కడైనా తక్కువగా జరుగుతుంటే అటువంటి ప్రతిదీ భూతద్దం వేసి చూసి మాకు చెప్పండి, లేదా సచార్ కమిటీ ఇంప్లిమెంటేషన్‌కు సంభంధించి ఏదైనా లోటు ఉంటే చెప్పండి. అటువంటి లోటు కూడా కరక్ట్ చేసుకోడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇవాళ ఈ ప్రభుత్వం మైనారిటీలకు సంబంధించిన ప్రతి విషయాన్ని కూడా ప్రొటెక్ట్ చేస్తోంది . ప్రతి ఒక్క మైనారిటీ కూడా ఇది తన స్వంత ప్రభుత్వం అనుకుంటారు. ఇందులో ఏ మాత్రం తేడా ఉండదు అని మీకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటాను.

Sri Akbaruddin Owaisi:- But what about the funds?

Mr Speaker: Owaisi Saab, the Chief Minister has assured the House that he will convene the meeting.

Sri Akbaruddin Owaisi: Sir, let the Chief Minister issue orders for releasing the money. That will suffice.

Mr. Speaker: This is the question hour. Already it is 11 'O clock. I am sorry now. Please sit down. Now I will leave it here. You wanted a meeting. The meeting will be convened. Now we will leave it here. When you are called for the meeting, you please take care in the meeting.

Because the matter relates to so many issues to sort out. This is the question hour. It is already 11 'O' clock. The Minister will convene the meeting and he will take it up.

Mr Akbaruddin Owaisi: Let the C.M. give 15% in the Prime Minister's 15 Point Programme.

Mr Speaker: We will leave it here now. The meeting will be convened. Owaisi sab, as assured, the Minister will call a meeting. We will leave it here now.

Rest of the questions are deemed to have been answered(అనుబంధము-1). The House is adjourned for Tea Break for 10 minutes.

(The House then adjourned at 11:05 for Tea Break)

(The House reassembled at 11.20AM after tea break)
(Mr.Speaker in the Chair)

MR.SPEAKER: Yes Owaisi sab, you can speak at length on the Demands. Let me first set the records straight. Now, we are on the demands. You can speak on the same issue. Now, please sit down. You have raised a question during the Question Hour. After 9.30 A.M. only Single Supplementaries. It continued for one and half hour. If you wants the Hon'ble Chief Minister's intervention, I will close the matter. Question Hour has been closed. Will you please listen to me. Now, I have allowed the discussion. ఈ రోజు ఇప్పుడే immediate గా డిమాండ్స్‌పైన డిస్‌కషన్ ఉంది. Absolutely it is…. It is not a practice. Now, we are on the demands. You please be seated for a minute.

SRI AKBARUDDIN OWAISI: Let them clarify whether they are giving 15% allocation to the Minorities or not?

MR.SPEAKER: Today we are having Minorities Welfare demands. It will start now. You see, as far as your question is concerned there was one conclusion. The conclusion for the question is, you are not satisfied. To sort out the matter, the Government has come forward. The Hon'ble Chief Minister has assured the House and he instructed the Minister to convey a meeting with the Minorities Legislators. In the meeting with the Minorities Legislators and the Minister, most of the matters can be sorted out. Regarding discussion on the issue, it is now 11.20A.M. I will straight away take up the demands. Whatever you want you are free to express your opinion.

(బడ్జెట్ పై క్లారిఫికేషన్స్ కావాలని గౌరవ సభ్యులు డిమాండ్ చేశారు, AIMIM సభ్యులు వెల్ లోకి వచ్చారు)

MR. SPEAKER: What is this ? ఏం క్లారిఫికేషన్స్ కావాలండీ? ఇప్పుడు వారు ముఖ్యమంత్రిగారి intervention కావాలన్నారు. ముఖ్యమంత్రిగారు intervene అయ్యాక ముఖ్యమంత్రిగారు ఇంటర్‌వీన్ అయ్యారు. కాబట్టి మేమంతా మాట్లాడతామంటున్నారు.

SRI AKBARUDDIN OWAISI: Sir, there is no need for the meeting. Let them give the money for the Minorities.

MR.SPEAKER: Owaisi Sab, you are asking for money. One Member is asking for clarification, another member is asking for rules. The House is on which issue? Let me set it straight. The question hour has been closed. Immediately right now we are on the demands. If you want you can participate in the discussion. డిమాండ్స్ మొత్తం బి.సి. వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ఎస్.సి. వెల్ఫేర్ పైనే ఉంది. You please avail that.

SRI AKBARUDDIN OWAISI: What is the necessity of the meeting? They are required to give money to the Minorities but they are not giving any assurance for the same.

MR.SPEAKER: Owaisi Saab, right now we have the Budget for the required money. The discussion is on the Minorities Welfare itself.

SRI AKBARUDDIN OWAISI: Sir, they have neither replied on the Governor's Address, nor on the Budget. What they will reply on the Demands?

MR.SPEAKER: I have an option now. You please listen to me for a minute. Would you like to protest?

SRI AKBARUDDIN OWAISI: Sir, you please send us out. We will go away. They are required to give money to the Minorities. Let them clarify whether they are going to give or not?

MR.SPEAKER: You have asked for a meeting to be convened. They are calling for a meeting. The House has to run through a certain procedure and practices. The Question Hour is over. Budget is there. Whatever amount you wish to demand, you can demand. You have intended that a meeting should be called for. The Minister has accepted it. Question Hour is over. We are on demands. Demands also comprise totally of the same thing. You have asked for Housing. In the Demands, there is Housing, Social Welfare, Tribal Welfare, Backward Classes Welfare, Minorities Welfare, Women Development & Child Welfare and Disabled Welfare.

SRI AKBARUDDIN OWAISI: Sir, shall we speak or walk out? We are telling this since last four years but in vain.

MR.SPEAKER: Owaisi sab, you have a right to speak, so you can speak. You please speak whatever you wish. If you do not want to speak, and wish to protest, then you can protest. You are speaking about giving of money. Now we have Budget Demands, I have put in all my efforts to restore normalcy in the House to run according to certain rules and regulations. The House cannot run according to your wishes. You are all Senior Leaders. We are on the Budget only.

SRI AKBARUDDIN OWASI: Sir, Budget Speech is over. Not a single word is mentioned therein about Minorities Welfare.

MR.SPEAKER: You are telling about the money. I am saying that we have the Budget. Those are the Demands.

శ్రీ నోముల నర్సింహయ్య : బడ్జెట్ పైన క్లారిఫికేషన్ ఇప్పించండి సార్.

MR.SPEAKER: Nomula Narsimhaiah Garu, if this is the kind of cooperation I get, how can I run the House? వెల్ఫేర్ డిమాండ్స్ నిన్న మూవ్ అయ్యాయి. నిన్న మాట్లాడలేదు. దయచేసి ఈ రోజన్నా మాట్లాడండి. వెల్ఫేర్‌లో ఇవన్నీ ఉన్నాయి. దానిపైన మాట్లాడండి. I am sorry, unless there is some kind of consensus it will be difficult to run the House. నిన్నటి ఎజెండా మొన్నటి ఎజండా మాట్లాడతామంటే ఎలాగండీ? ఈ విధంగా ప్రతి ఒక్కళ్లు ఒక్కొక్క డిమాండ్ తీసుకువస్తే How can I move forward? బడ్జెట్‌పై క్లారిఫికేషన్ మీరు అడుగుతున్నారు, క్లోజ్ అయిన క్వశ్చన్ పైన క్లారిఫికేషన్ వారడుగుతున్నారు. It is not my duty to clear all your confusions. You people should come with clarity.

(INTERRUPTIONS)

That matter is over. You see, you are Senior Members. I will take up the matter before the House. The B.C., Minorities, S.C., S.T., and Tribal Welfares demands are here for discussion. If you are not satisfied, you can avail the opportunity. You can express your views through discussion. Not like this. I will give you an opportunity while talking on demands. If you want me to run the House these are the options available. If you insist and if you feel that there is no co-ordination what can I do? The Chair can only implement your wishes if there is unanimity. There is a scope to discuss. I am asking you to speak on the Demands. If you do not want to speak, what should I do? Now, my appeal to all of you, one minute.

Mr. Devender Goud Garu, Mr.Venkat Reddy Garu, Mr. Kishan Reddy Garu, Mr.Nomula Narsimhaiah Garu, Mr.Komireddi Ramulu Garu, and all, my only issue here is I want to set the records straight once for all. నిన్న బడ్జెట్ ఇష్యూ క్లోజ్ అయిపోయింది. Clarification is over. Owaisi sab, you are very strict in following rules and today it is Friday. The Fifteen Point programme is over. Now the issue is on demands. మీరు డిమాండ్స్ టేకప్ చెయ్యమంటే నేను టేకప్ చేస్తాను. అందులో ఎస్.సి . వెల్ఫేర్, ఎస్.టి. వెల్ఫేర్, బి.సి.వెల్ఫేర్ ఉంది. ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోండి. లేదా మీరంతా ఒక రౌండ్ నిరసన తెలుపుతారా మీ నిరసన తెలుపడానికి చివరి అవకాశమిస్తున్నాను This is all I can say. Nothing more than this. Today it is Friday and it is Non Official Resolutions day i.e. today is the day of the Members. Non Official Resolutions are sufficient, that have to be moved. This is the issue.

ఉ.11.30

(అంతరాయం)

అట్లా జరగదు అండీ, మీకు తెలియదు ్once it is over, it is over. The House should keep moving forward. మొన్న ఏమైంది, అంతకుముందు ఏమైంది అనే మాట కాదు, ఇప్పుడు మన ముందు డిమాండ్స్ ఉన్నాయి If you are confused, what can I do? My last and final appeal ఇప్పుడు హౌస్‌లో డిమాండ్స్‌పై చర్చ వుంది. మీరు చర్చలో మాట్లాడాలంటే దయచేసి మాట్లాడండి. Please speak.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, what does the Govt. intents to do regarding Prime Minister's 15 Point Programme?

MR.SPEAKER: Owaisi Sab, you are still on the 15 Point Programme. Minister is arranging a meeting with you on the subject. If you are not satisfied by the Minister's reply, you can speak on the Minorities Welfare Demand. Then Minister will again reply. If you still will not be satisfied, you will be given a chance to express your views. This is the position of the House. I cannot do anything more than this. These are the rules.

SRI AKBARUDDIN OWAISI: Sir, is there no importance for Prime Minister's programme? It is the Prime Minister's programme.

MR.SPEAKER: Owaisi Sab, you can speak on that, it will be on Demands.

నర్సింహయ్యగారు ఎట్లా ఇది హౌస్‌కి ఏదన్నా శాంక్టిటీ ఉండాలి కదా? నిన్న అయిన దానిని ఈ రోజు ప్రొటస్టు చేస్తామంటే ఎట్లా? Yes, I am appealing to all the Members….. My final appeal….. The budget has to move on. It will be on demands. Owaisi Saab, if you are on debate, you can discuss. ఈ రోజు మైనారిటీస్ క్వొశ్చన్‌తో క్లోజ్ చేశాను. వెల్‌ఫేర్ డిమాండ్స్ ఉన్నాయి, వెల్‌ఫేర్‌పై మీరు మాట్లాడండని చెబుతున్నాను. Kindly avail the opportunity. Let us have some sanctity to the House. దయచేసి మీరు..... .. I am appealing to you. Well, if you are insisting, there is nothing more I can do.

(Interruption)

Well, I did my best. I am sorry. If this is the way, you will be the losers. I am sorry.

The House is adjourned to meet again at 8.30 AM on Monday, the 3rd March, 2008.

(The House then adjourned at 11:34 AM, to meet again at 8.30 A.M. on 3rd March,2008)